సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

శనివారం 24 అక్టోబర్ 2026

జిల్లాలో ఇక....రౌడీయిజం లేని రాజకీయం..!!

....నల్లచెరువు జడ్పీటీసీగా పరిటాల శ్రీరామ్ నామినేషన్

....జిల్లాలో సరికొత్త రాజకీయ పరిణామం

.....ఎమ్మెల్యేలు కందికుంట, ఎంఎస్ రాజుతో కలిసి శ్రీరామ్ నామినేషన్

....స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్న శ్రీరామ్

.....గతంలో లాగా దౌర్జన్యాలు లేవు.. స్వేచ్ఛగా నామినేషన్లు జరుగుతున్నాయన్న శ్రీరామ్

పుట్టపర్తి అక్టోబర్ 23 సీమ వార్త.



శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ సరికొత్త రాజకీయాలు తెరపైకి వచ్చాయి. ఎవరూ ఊహించని విధంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు జడ్పీటీసీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎలాంటి హడావుడి లేకుండా, అత్యంత సాదాసీదాగా ఆయన ఈ నామినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ వెంట కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు తదితరులు పాల్గొన్నారు. నామినేషన్ దాఖలు చేసిన అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అన్ని చోట్లా క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తం - మిగతా3లో

గడపగడపలో చెప్పాం... చెప్పినవన్నీ చేస్తున్నామని...!!

....గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి

.....చెప్పాం.. చేస్తున్నాం -- ఇచ్చిన హామీల అమలే మా లక్ష్యం

.....వైఎస్సార్సీపీ అసత్య ఆరోపణలను వాస్తవాలతో తిప్పికొట్టాలి...మంత్రి సవిత

....ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలి







క్లీన్ చిప్ కై... "శ్రీరాశీ"ముని బ్రహ్మాస్త్రం..!!

.....స్థానిక ఎన్నికల పై పరిటాల శ్రీరామ్ వ్యూహాత్మక అడుగులు....జిల్లాలో ముఖ్య నేతలతో వరుస భేటీలు

....ఎంఎస్ రాజుతో కలిసి పుట్టపర్తి పార్టీ కార్యాలయంలో ముఖ్యనేతలతో చర్చలు

....మాజీ మంత్రి పల్లెతో మర్యాదపూర్వక భేటీ....పరిటాల ఘాట్ వద్ద తండ్రి రవీంద్రకు ఘన నివాళి

ధర్మవరం రూరల్ అక్టోబర్ 23 సీమ వార్త :





శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ వ్యూహాత్మకంగా ముందుకెళ్తున్నారు. నల్లచెరువు జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం కూటమి యువనేత పరిటాల శ్రీరామ్ జిల్లావ్యాప్తంగా తన రాజకీయ పర్యటనలను ముమ్మరం చేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జిల్లాలోని ముఖ్య నేతలందరినీ వరుసగా కలుస్తూ సరికొత్త వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా నామినేషన్ ప్రక్రియ ముగిసిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎస్. రాజుతో కలిసి పరిటాల శ్రీరామ్ పుట్టపర్తిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వెళ్లారు. అక్కడ నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నేతలు, కూటమి శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి క్లీన్ స్వీప్ దిశగా ఎలాంటి వ్యూహాత్మక చర్యలు తీసుకోవాలో, క్యాడర్‌ను ఎలా సమన్వయం చేసుకోవాలో ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. అక్కడి నుంచి నేరుగా పుట్టపర్తిలోనే ఉన్న మాజీ మంత్రి, సీనియర్ నేత పల్లె రఘునాథ్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తాను జడ్పీటీసీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన విషయాన్ని పల్లె రఘునాథ్ రెడ్డికి, పల్లె సింధూర రెడ్డి కి తెలియజేస్తూ ప్రస్తుత రాజకీయ సమీకరణాలు, స్థానిక పోరులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ నేరుగా తన స్వగ్రామమైన రామగిరి మండలం వెంకటాపురానికి చేరుకున్నారు. అక్కడ ఇలవేల్పు ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, పరిటాల రవీంద్ర స్మారక చిహ్నమైన 'పరిటాల ఘాట్' వద్దకు వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రి సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించిన శ్రీరామ్.. కాసేపు అక్కడే గడిపారు. శ్రీరామ్ వరుస భేటీలతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూటమి క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం వ్యక్తమవుతోంది.

జిల్లా పరిషత్‌లో... పెదరాసుకు పీఠం..

..... ఆదర్శ విద్యాసంస్థల అధినేతే సరైనోడు.

....పుట్టపర్తి జడ్పిటిసి బరిలో పెదరాసు సుబ్రహ్మణ్యం...టీడీపీ తరఫున నామినేషన్

....బలిజ సామాజిక వర్గం నుంచి బలమైన నేతకు పార్టీ పిలుపు

....అభివృద్ధే అజెండా..పుట్టపర్తి రూపురేఖలు మారుస్తానన్న సుబ్రహ్మణ్యం

పుట్టపర్తి, అక్టోబర్ 23 (సీమవార్త బ్యూరో) :






పుట్టపర్తి నియోజకవర్గ రాజకీయాల్లో శుక్రవారం కీలక ఘట్టం చోటుచేసుకుంది. జడ్పిటిసి ఎన్నికల్లో పుట్టపర్తి మండలం నుంచి టీడీపీ అభ్యర్థిగా పెదరాసు సుబ్రహ్మణ్యం తన నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువు జడ్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రానికి కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చారు. బుక్కపట్నం మండలానికి చెందిన పెదరాసు సుబ్రహ్మణ్యం (60) ఓసీ బలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నేత, మరియు విద్యా సంస్థల అధినేత. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో దశాబ్దాలుగా ప్రజల మధ్య ఉంటూ, సేవా కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్ఠానం ఆయనకు టికెట్ ఇస్తుందని సుబ్రహ్మణ్యం ఆశాభావం వ్యక్తం చేశారు. నామినేషన్ అనంతరం పెదరాసు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. పుట్టపర్తి మండలం అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, ప్రతి గ్రామానికి మెరుగైన రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పాఠశాలలు, వైద్య సదుపాయాల కల్పనే తన ప్రాధాన్యత అని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికీ చేర్చి, పుట్టపర్తిని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదం, కార్యకర్తల అండతో ఈ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని, గెలిచిన మరుక్షణం నుంచే ప్రజలకు అందుబాటులో ఉంటూ పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.....

59 నామినేషన్లు వేసిన వివిధ పార్టీ అభ్యర్థులు.....



నంబుల పూలకుంట: అక్టోబర్ 23 (సీమవార్త): నంబులపూలకుంట మండలం ఒక జడ్పిటిసి స్థానానికి9 ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో ప్రశాంతంగా ముగిసింది. ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు మూడు రోజులు పాటు జరిగిన నామినేషన్లు దాఖల సమయంలో మొత్తం 59 నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్లు వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలా చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ స్వామి నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి లు తెలిపారు.జడ్పిటిసి స్థానానికి తేదేపా అభ్యర్థి పోరెడ్డి రాజమ్మ, వైకాపా అభ్యర్థి ముసలి రెడ్డి గారి అనురాధమ్మ, నామినేషన్లు దాఖలు చేశారు. 9 ఎంపీటీసీ స్థానాలకు తెదేపా 24,వైకాపా 31,జనసేన 2, ఇండిపెండెంట్ 2 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మూడు రోజులు పాటు నామినేషన్ ప్రక్రియ మండల పరిషత్ కార్యాలయంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనం చోటు చేసుకోకుండా ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఎంపీటీసీ బరిలో వివిధ పార్టీల అభ్యర్థులు.. 65 నామినేషన్లు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, (సీమవార్త): ప్రొద్దుటూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారంతో ప్రశాంతంగా ముగిసింది. మండలవ్యాప్తంగా వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థి కలిపి మొత్తం 65 నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజైన శుక్రవారం సుమారు 53 నామినేషన్లు సమర్పించినట్లు సమాచారం. పార్టీల వారీగా తెలుగుదేశం పార్టీ తరఫున 37, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 17, జనసేన పార్టీ తరఫున ఏడు, సీపీఎం తరఫున మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. అదేవిధంగా ఒక స్వతంత్ర అభ్యర్థి కూడా నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ల గడువు ముగియడంతో తదుపరి ఎన్నికల ప్రక్రియపై అభ్యర్థులు, రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత రానుంది.

అభ్యర్థుల భద్రతే లక్ష్యంగా పోలీసుల చర్యలు



కడప, అక్టోబర్ 23, (సీమవార్త): వైఎస్సార్ కడప జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం కడపలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. నామినేషన్ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాల పరిసరాల్లో 100, 500 మీటర్ల పరిధిలో భద్రతను కట్టుదిట్టం చేసి, నిరంతరం పర్యవేక్షణ చేపట్టామన్నారు. కడప, రాజంపేట, మైదుకూరు ప్రాంతాల్లో అభ్యర్థులకు అవసరమైన పోలీసు రక్షణ కల్పించినట్లు పేర్కొన్నారు. భద్రతాపరమైన సమస్యలు ఎదురైతే పోలీసులను సంప్రదించాలని, అత్యవసర సహాయం కోసం 112 నంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. ఎన్నికల తదుపరి దశల్లోనూ భద్రతా ఏర్పాట్లు కొనసాగిస్తూ, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

నేడు ఎంపీటీసీ నామినేషన్ల పత్రాలు పరిశీలన..

పెనుకొండ అక్టోబర్ 23సీమవార్త. స్థానిక పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీటీసీ స్థానానికి పోటీచేసిన అభ్యర్థుల పత్రాలు పరిశీలన చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారులు కృష్ణ మీనన్,ఉమాదేవి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా 8 ఎంపీటీసీ స్థానాలు గాను ఇరు పార్టీల నాయకులు 48 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు శనివారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు లోపు నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల పత్రాలు సరిచూసుకోవాలని రిటర్నింగ్ అధికారులు కృష్ణ మీనన్ ఉమాదేవి తెలిపారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



యాడికిఅక్టోబర్ 23 (సీమ వార్త) అమీనా కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నంద్యాల శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారిచే యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర అమీనా ఆప్టికల్స్ లో శుక్రవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 50 మందికి కంటి వైద్య నిపుణులు తిప్పే స్వామి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 20 మందికి కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా కంటి ఆసుపత్రి యజమాని సయ్యద్ తదితరులు పాల్గొన్నారు

బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా మంత్రి సతీమణి ఎన్నికల ప్రచారం.



ధర్మవరం అక్టోబర్ 23 సీమ వార్త; ధర్మవరం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం కొనసాగుతోంది. ఇందులో భాగంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ,వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ సతీమణి త్రివేణి ధర్మవరం పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. బీజేపీ తరఫున పోటీ చేస్తున్న 46వ వార్డు అభ్యర్థి జింకా భారతి, 16వ వార్డు అభ్యర్థి కృష్ణాపురం రజియా బేగం, 19వ వార్డు అభ్యర్థి గుండా పద్మావతి లతో కలిసి ఆయా వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి ఆయా వార్డుల ప్రజలతో మాట్లాడి, బీజేపీ అభ్యర్థులను కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వార్డుల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ధర్మవరం పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు తమ మద్దతు తెలపాలని కోరారు. అదేవిధంగా ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్ ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని త్రివేణి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలిచి, ఎన్నికల్లో విజయాన్ని అందించాలని ఆమె కోరారు.

బొమ్మనహల్ జడ్పీటీసీ అభ్యర్థిగా జనసేన నుంచి శివరాం నామినేషన్



బొమ్మనహల్, అక్టోబర్ 23 (సీమవార్త): బొమ్మనహల్ మండలంలో జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థిగా శివరాం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారులకు తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.శివరాం నామినేషన్ కార్యక్రమంలో ముల్లా సికందర్ భాష, సుపుత్ర, భూపతి, మారుతి, దుర్గేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొని మద్దతు తెలిపారు. జనసేన పార్టీ అభిమానులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

తిమ్మంపల్లి ఎంపీటీసీ నామినేషన్ వివాదం...

నామినేషన్ ను అడ్డుకున్నారని వైసీపీ ధర్నా

యాలనూరులో టీడీపీ, వైసీపీ ఇరువర్గాల రాళ్ల దాడితో ఉద్రిక్తత




యాలనూరు/తాడిపత్రి అక్టోబర్ 23 సీమ వార్త: సింగనమల నియోజకవర్గం, యాలనూరు మండల కేంద్రంలో శుక్రవారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి స్వగ్రామమైన తిమ్మంపల్లి ఎంపీటీసీ స్థానానికి తమ అభ్యర్థిని నామినేషన్ వేయనివ్వలేదని ఆరోపిస్తూ వైసీపీ నాయకులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న టీడీపీ నాయకులకు, వైసీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చెలరేగి, పరస్పరం రాళ్లతో దాడి చేసుకున్నారు. దీంతో అక్కడ ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం యాలనూరులో పరిస్థితి అదుపులో ఉందని పోలీసులు తెలిపారు.

ఎస్ఐఆర్ రద్దు చేయాలంటూ 'ఎద్దెలు కర్ణాటక' సంఘం కార్యకర్తల నిరసన



బళ్లారి, అక్టోబర్ 23 సీమవార్త: అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే చర్యకు దిగిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 'ఎద్దెలు కర్ణాటక' సంఘం కార్యకర్తలు, నాయకులు నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'ఎస్ ఐ ఆర్' రూపకర్తలైన మోదీ, అమిత్ షాలు, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎన్నికల కమిషనర్‌ను కాపాడుతున్నారని వారు ఆరోపించారు. రాయల్ సర్కిల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, డిసి కార్యాలయం ముందున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుంది. ప్రధాన మంత్రి, హోం మంత్రి , ఎన్నికల కమిషనర్ కలిసి ఓట్లను దొంగిలించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని నిరసనకారులు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను దేశంలోని ఓటర్లు ఏ పరిస్థితుల్లోనూ సహించబోరని వారు స్పష్టం చేశారు. రైతులు, కార్మికులు, దళితులు, విద్యార్థులు, యువత, మహిళలు, ఆదివాసీలు, మైనారిటీలు మరియు వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వివిధ సంస్థలు ఏకమై, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు 'పీపుల్ ఎగైనెస్ట్ ఎస్ ఐ ఆర్' అనే జాతీయ స్థాయి వేదికను ఏర్పాటు చేశాయని 'ఎద్దెలు కర్ణాటక' సభ్యులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో 'ఎద్దెలు కర్ణాటక' సభ్యులు సిద్ధన్న పన్నరాజ్, ఈ. మనయ్య, ఎన్.డి. వెంకమ్మ, సంగనకల్లు విజయ్ కుమార్, హుసేనప్ప, హ్యూమన్ ఖాన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకే ముప్పు తెచ్చేలా కూటమి పాలన: రాచమల్లు



ప్రొద్దుటూరు అక్టోబరు 23, (సీమవార్త): స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా టీడీపీ నాయకులు, పోలీసులు అడ్డుకున్నారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం దొరసానిపల్లెలోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ, అభ్యర్థుల రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసేలా వ్యవహరించారని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో ఓటర్లు ఓటు వేయకుండానే 52 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్‌తో పాటు జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కూటమి కైవసం చేసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సమయంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులపై దాడులు చేసి, పత్రాలు చించివేసినట్లుగానే ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలోనూ అడ్డంకులు సృష్టించారని ఆరోపించారు. కూటమి రెండున్నరేళ్ల పాలన, సూపర్ సిక్స్ హామీల అమలులో వైఫల్యమే ఈ పరిస్థితులకు కారణమని రాచమల్లు విమర్శించారు. గత వారం రోజులుగా పోలీసులు టీడీపీకి మద్దతుగా వ్యవహరించారని, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరినా టీడీపీ శ్రేణులు పట్టించుకోలేదని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో అడ్డంకులు ఎదురైనప్పటికీ పోలీసులు పటిష్ఠ భద్రత కల్పించామని, అధికారులు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ప్రకటించడం దారుణమన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ఎన్నికల్లో ప్రజలు తమ అభిప్రాయాన్ని స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉండాలని రాచమల్లు అన్నారు. ప్రస్తుత పరిణామాలను ప్రజలు గమనించి, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యానికి అడ్డంకులు ఏర్పడితే భవిష్యత్తులో ఓటు వేసే హక్కుకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

చివరి రోజు 89 నామినేషన్లు దాఖలు

మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త ఎంపీటీసీ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రానికి 89 నామినేషన్లు ఇరుపార్టీలవారు దాఖలు చేసినట్లు ఆర్వో ప్రసాద్ రెడ్డి, ఏఆర్ఓ సోనియాబాయి తెలిపారు. పార్టీల వారీగా తెలుగుదేశం పార్టీ తరఫున 44 నామినేషన్లు, వైకాపా తరఫున 33 నామినేషన్లు, జనసేన తరఫున ఐదు నామినేషన్లు, కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు నామినేషన్లు, ఇండిపెండెంట్ లో నలుగురు నామినేషన్లు వేయడం జరిగిందన్నారు. శుక్రవారం అన్ని పార్టీలతో కలిసి 89 నామినేషన్లు వేయడం జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.

వైసీపీ శ్రేణులు ధైర్యంగా ఉండాలి.. అండగా నిలుస్తా:

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, (సీమవార్త): ప్రొద్దుటూరు, రాజుపాలెం మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను నామినేషన్లు దాఖలు చేయకుండా అడ్డుకున్నారని, తమపై, తమ కుటుంబాల్లోని మహిళలపై దాడులు జరిగాయని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు, మద్దతుదారులు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన పరిణామాలను ఆయనకు వివరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు భయపడకుండా ధైర్యంగా ఉండాలని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సూచించారు. కష్టకాలంలో పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తానని, వారి కుటుంబాలకు కూడా అవసరమైన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాడుతూ, పార్టీ శ్రేణులకు న్యాయం జరిగే వరకు వెన్నంటి ఉంటానని తెలిపారు.

యాడికిలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ ప్రక్రియ

16 ఎంపీటీసీ స్థానాలకు 89 నామినేషన్లు దాఖలు

సీఐ ఆర్. శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో విజయవంతం



యాడికి అక్టోబర్ 23 (సీమ వార్త) యాడికి మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ ఈరోజుతో ప్రశాంతంగా ముగిసింది. నామినేషన్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకోకుండా సీఐ ఆర్. శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారని ఇరువురి పార్టీ నాయకులు మరియు ప్రజలు సీఐఆర్ శ్రీనివాసులకి మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఇందులో భాగంగా నామినేషన్ కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపడుతూ, అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి వివాదాలు, ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించారు. 16 ఎంపీటీసీ స్థానాలకు 89 నామినేషన్లు యాడికి మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 89 నామినేషన్లు దాఖలయ్యాయి. పార్టీలు, స్వతంత్ర అభ్యర్థుల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ (టీడీపీ): 43 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ): 27 భారతీయ జనతా పార్టీ (బీజేపీ): 04 జనసేన పార్టీ: 01స్వతంత్ర అభ్యర్థులు: 14 మొత్తం నామినేషన్లు: 89 పోలీసుల సమన్వయంతో ప్రశాంతంగా ముగింపు సీఐ ఆర్. శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో నామినేషన్ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తయింది. నామినేషన్ ప్రక్రియ ముగియడంతో తదుపరి ఎన్నికల ఘట్టాలపై అభ్యర్థులు, రాజకీయ పార్టీల దృష్టి సారించనున్నారు. రానున్న ఎన్నికలు కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచిస్తున్నారు.

బళ్లారిలో రూ.70 లక్షల పన్ను ఎగవేత: చార్టెడ్ అకౌంటెంట్ ప్రవీణ్ కుమార్ దంపతుల నిర్వాకం

జిల్లా సైబర్ స్టేషన్లో 13 మంది వ్యాపారుల ఫిర్యాదు

బళ్లారి, అక్టోబర్ 23 సీమవార్త: నగరంలోని కొందరు దుకాణ యజమానుల అకౌంటింగ్ మరియు జీఎస్టీ ఫైలింగ్ ప్రక్రియలకు సంబంధించి సుమారు రూ.70 లక్షల పన్ను ఎగవేత జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ వ్యవహారంలో చార్టర్డ్ అకౌంటెంట్ ప్రవీణ్ కుమార్ మరియు ఆయన భార్య నిర్మలా దేవి పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం సైబర్ పోలీసులు ఈ కేసులోని వివిధ అంశాలపై విచారణ జరుపుతున్నారు. ప్రవీణ్ కుమార్ 'శ్రీ జె ట్రేడర్స్' అనే సంస్థతో కుమ్మక్కై, పలువురు దుకాణ యజమానుల అకౌంట్లు, జీఎస్టీకి సంబంధించిన పనులను ఆయనే నిర్వహించేవారని సమాచారం. తమ వ్యాపార రికార్డులను ఆయనకు అప్పగించిన కొందరు వ్యాపారులు, ఇప్పుడు తమ ఖాతాల్లో తేడాలను గుర్తించామని ఆరోపిస్తున్నారు. వ్యాపారులు అందించిన సమాచారం ప్రకారం, అసలు బిల్లుల్లోని డబ్బు మొత్తాలను మార్చి, తక్కువ విలువ కలిగిన లావాదేవీలను ఎక్కువ మొత్తంగా చూపించారని ఆరోపణలు ఉన్నాయి. ఉదాహరణకు, రూ.2,000 విలువైన బిల్లును రూ.1.50 లక్షలు లేదా రూ.2 లక్షలుగా మార్చి, ఆ వ్యాపారం 'శ్రీ జె ట్రేడర్స్' పేరుతో జరిగినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించారని కొందరు వ్యాపారులు పేర్కొంటున్నారు. అయితే, ఈ ఆరోపణల వాస్తవికతను నిర్ధారించాలంటే అసలు బిల్లులు, జీఎస్టీ రిటర్నులు, ఈ-వే బిల్లులు, బ్యాంక్ లావాదేవీలు మరియు ఇతర ఎలక్ట్రానిక్ రికార్డులను సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుంది. లిపన్ను నోటీసుల పట్ల వ్యాపారుల్లో ఆందోళనలి తమ దుకాణాల్లో జరిగిన వాస్తవ లావాదేవీల కంటే, రికార్డుల్లో చూపిన లావాదేవీల మొత్తం చాలా ఎక్కువగా ఉండటంతో, పన్ను పరమైన సమస్యలు ఎదురవుతాయేమోనని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. కొందరు దుకాణ యజమానులకు ఇప్పటికే పన్ను బకాయిలకు సంబంధించి నోటీసులు అందాయని సమాచారం. తమ అసలు వ్యాపార టర్నోవర్ లక్షల్లో మాత్రమే ఉండగా, రికార్డుల్లో మాత్రం అంతకంటే చాలా ఎక్కువ మొత్తాలు కనిపిస్తున్నాయని వ్యాపారులు ప్రధానంగా ఆరోపిస్తున్నారు. అకౌంటింగ్ అవసరాల కోసం తమ బ్యాంక్ ఖాతాలు, చెక్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు మరియు ఇతర పత్రాలను ఇతరుల వద్ద ఉంచిన వ్యాపారులు, ఆ పత్రాలను ఎలా ఉపయోగించారో మరియు ఎలా నిర్వహించారో సమగ్రంగా విచారించాలని కోరుతున్నారు. లి13 మంది వ్యాపారుల ఫిర్యాదులు?లి సుమారు 13 మంది వ్యాపారులు ఈ విషయమై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. గత కొన్ని నెలలుగా సంబంధిత శాఖలను, పోలీసు అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించామని, అయితే కేసు నమోదు చేయడంలో జాప్యం జరగడం పట్ల తాము అసంతృప్తిగా ఉన్నామని వ్యాపారులు ఆరోపిస్తున్నారు. తాము గతంలోనే ఏపీఎంసీని, బ్రూస్‌పేట పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినప్పటికీ, ఎటువంటి తక్షణ చర్యలు తీసుకోలేదని వ్యాపారులు పేర్కొంటున్నారు. పోలీసు శాఖ నుండి అధికారిక వివరణ వచ్చిన తర్వాతే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఇది జీఎస్టీ ఎగవేతనా లేక రికార్డుల్లో లోపాలా? ఈ వ్యవహారంలో కేవలం అకౌంటింగ్ పరమైన పొరపాట్లు ఉన్నాయా, లేక లావాదేవీల మొత్తాన్ని పెంచి చూపడం ద్వారా ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడ్డారా అనే అంశంపై విచారణ జరగాల్సి ఉంది. అంతేకాకుండా, ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ దుర్వినియోగం జరిగిందా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నుల్లో తేడాలు ఉన్నాయా లేదా అక్రమ ఆర్థిక లావాదేవీలు జరిగాయా అనే కోణాల్లో సంబంధిత అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది. 'శ్రీ జె ట్రేడర్స్' పేరుతో పలువురు వ్యాపారుల జీఎస్టీ ఫైలింగ్‌లలో లావాదేవీలు నమోదయ్యాయని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఆ లావాదేవీల పరిమాణం, వ్యాపార లావాదేవీల ప్రామాణికత మరియు పత్రాల మూలాలను ధృవీకరించడం చాలా కీలకం. లివివిధ శాఖల పాత్రపై స్పష్టత అవసరంలి ఈ కేసు నేపథ్యంలో, వాణిజ్య పన్నుల శాఖ మరియు ఆదాయపు పన్ను శాఖకు సంబంధించిన



రికార్డులను పరిశీలించాల్సిన అవసరం ఏర్పడింది. పన్ను ఫైలింగ్‌లు, లావాదేవీల రికార్డులు లేదా నిధుల మూలాల విషయంలో ఏవైనా అక్రమాలు జరిగాయేమో సంబంధిత శాఖలు చట్టపరంగా ధృవీకరించాలి. ఒకవేళ అధికారుల నిర్లక్ష్యం లేదా విధుల్లో వైఫల్యంపై ఆరోపణలు ఉంటే, వాస్తవాలను వెలికితీసేందుకు వాటిపై సమగ్ర విచారణ జరగాలి. అయితే, ప్రస్తుతానికి ఏ అధికారి లేదా వ్యక్తి పాత్రకు సంబంధించి ఎటువంటి అధికారిక సమాచారం లేదు. లిసమగ్ర విచారణ ద్వారా వాస్తవాలు వెలుగులోకి రావాలిలి సుమారు రూ.70 లక్షల పన్ను ఎగవేతకు సంబంధించిన ఈ వ్యవహారం వ్యాపార వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది. వర్తకుల అసలు ఇన్వాయిస్‌లు, జీఎస్టీ రిటర్నులు, బ్యాంక్ రికార్డులు, ఈ-వే బిల్లులు మరియు డిజిటల్ లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా పూర్తి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. ఫిర్యాదు చేసిన వర్తకులకు న్యాయం జరగాలని ప్రజలు ఆశిస్తున్నారు. అంతేకాకుండా, మోసపూరిత లేదా తప్పుడు పత్రాల ఆధారంగా ఏదైనా పన్ను బాధ్యతను అన్యాయంగా విధించినట్లయితే, చట్టప్రకారం దానిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, ఈ ఆరోపణలపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది కాబట్టి, కోర్టులో నేరం రుజువు అయ్యే వరకు సంబంధిత వ్యక్తులను దోషులుగా పరిగణించకూడదు. పోలీసు శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ ఇచ్చే అధికారిక ప్రకటనలు, విచారణ నివేదికల ద్వారానే ఈ కేసులోని అసలు వాస్తవాలు బయటకు రావాల్సి ఉంది.

ఈశాన్య ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలు: బళ్లారి జిల్లాలో 86.50 శాతం పోలింగ్ నమోదు

మొత్తం 3,393 ఓటర్లలో 2,935 మంది ఓటు హక్కు వినియోగించుకున్న ఉపాధ్యాయులు

కరూరు నాడ కచేరి కేంద్రంలో 98 శాతానికి పైగా పోలింగ్ నమోదు

బళ్లారి, అక్టోబర్ 23 సీమవార్త: కర్ణాటక ఈశాన్య ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బళ్లారి జిల్లాలో శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని తొమ్మిది పోలింగ్ కేంద్రాల్లో మొత్తం 86.50 శాతం పోలింగ్ జరిగింది. జిల్లా యంత్రాంగం వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లాలో మొత్తం 3,393 మంది నమోదిత ఓటర్లు ఉండగా, వారిలో 1,814 మంది పురుషులు మరియు 1,579 మంది మహిళలు ఉన్నారు. వీరిలో 1,615 మంది పురుషులు, 1,320 మంది మహిళలు మొత్తం 2,935 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లాలో పురుష ఓటర్లలో 89.08 శాతం మంది, మహిళా ఓటర్లలో 83.54 శాతం మంది ఎన్నికల్లో పాల్గొన్నారు. ఉదయం 10 గంటల సమయానికి 409 ఓట్లు (12.05 శాతం) పోలుకాగా మధ్యాహ్నం 12 గంటల సమయానికి ఈ సంఖ్య 1,453 (42.82%) కు పెరిగింది. మధ్యాహ్నం 2:00 గంటల సమయానికి 2,333 ఓట్లు (68.76 శాతం) నమోదయ్యాయి. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం 2,935 ఓట్లు పోలవ్వగా, తుది పోలింగ్ శాతం 86.50 శాతంగా నమోదైంది.లిపోలింగ్ కేంద్రాల వారీగా ఓటింగ్ వివరాలులి బళ్లారి తాలూకా కార్యాలయ పోలింగ్ కేంద్రంలో, మొత్తం 939 మంది ఓటర్లలో 791 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు; ఇక్కడ 84.24% పోలింగ్ నమోదైంది. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో 700 మంది ఓటర్లకు గాను 590 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు; దీనితో పోలింగ్ శాతం 84.29%గా నమోదైంది. అదే కళాశాలలోని గది సంఖ్య 3లో, 564 మంది ఓటర్లకు గాను 471 మంది ఓటు వేశారు, దీనివల్ల పోలింగ్ శాతం 83.51 శాతంగా నమోదైంది. కంప్లీ మున్సిపల్ కార్యాలయంలో, 216 మంది ఓటర్లకు గాను 204 మంది ఓటు వేయగా, పోలింగ్ శాతం 94.44గా నమోదైంది. కురుగోడు తాలూకా కార్యాలయంలో 120 మంది ఓటర్లకు గాను 110 మంది ఓటు వేశారు. సండూరు తాలూకా కార్యాలయంలో 387 మంది ఓటర్లకు గాను 344 మంది ఓటు వేశారు. సిరుగుప్ప తాలూకా కార్యాలయంలో 313 మంది ఓటర్లకు గాను 281 మంది ఓటు వేశారు. టెక్కలకోట టౌన్ పంచాయతీ



కార్యాలయంలో 96 మంది ఓటర్లకు గాను 87 మంది ఓటు వేశారు. కరురు నాడ కచేరి లో 58 మంది ఓటర్లకు గాను 57 మంది ఓటు వేశారు, దీనితో పోలింగ్ శాతం 98.28%గా నమోదైంది. జిల్లాలోని తొమ్మిది పోలింగ్ కేంద్రాలలో, కరురు నాడ కచేరి అత్యధిక పోలింగ్ శాతం నమోదు కావడం విశేషం. కర్ణాటక ఈశాన్య ఉపాధ్యాయ నియోజకవర్గానికి ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తున్న జిల్లాధికారి కె. నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఉపాధ్యాయ ఓటర్లు ఎంతో ఉత్సాహంతో ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎంపీటీసీల నామినేషన్ ప్రక్రియ

నల్లమాడ:అక్టోబర్ 23 (సీమ వార్త): స్థానిక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో గత మూడు రోజులు పాటు పకడ్బందీగా నిర్వహించిన 12 ఎంపీటీసీ స్థానాల నామినేషన్ల పర్వం శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది.ఇందులో మొత్తం:72 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి రాజశేఖరరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్ సీపి తరుపున 36 మంది అభ్యర్థులు,టీడీపీ పార్టీ తరుపున 32 మందీ అభ్యర్థులు,బీజేపీ పార్టీ తరుపున ముగ్గురు,ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒక్కరు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు.ఈ నెల 27 వ తేదీన సూట్నీ అదే రోజున అధికారంగా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్లు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.అయితే అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ,ఎస్సైలు శ్రీనివాసులు,సతీష్,పోలీస్ సిబ్బంది భద్రత కల్పించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అంజనప్ప,ఏవో శ్రీనివాసరెడ్డి,తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే మా అజెండా.. 13వ వార్డులో రంగనాథ్ రెడ్డి ఇంటింటి ప్రచారం



తాడిపత్రి అక్టోబర్ 23 సీమవార్త: తాడిపత్రి పట్టణంలోని 13వ వార్డులో టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి ఎం. రంగనాథ్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన వార్డు ప్రజలకు వివరించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మా పర్వీన్ కి, 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

మడకశిర జడ్పిటిసి గా మాజీ ఎమ్మెల్సీ గుండు మన సోదరుడు నామినేషన్ దాఖలు



మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త మడకశిర రూరల్ మండలం, జడ్పిటిసి అభ్యర్థిగా శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు మన తిప్పేస్వామి సోదరుడు గుండుమల చంద్రప్ప నామినేషన్ దాఖలు చేసిన గుండుమల చంద్రప్ప . శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించడం జరిగింది. రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్, లక్ష్మీనారాయ మడకశిర మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్ తో కలిసి నామినేషన్ వేసిన గుండుమల చంద్రప్ప . ప్రజల ఆశీస్సులతో ప్రజాసేవకు, అభివృద్ధికి కట్టుబడి ముందుకు సాగుతానని ఈ సందర్భంగా మాటాయిచిన గుండుమల చంద్రప్ప. ప్రజాసేవ చేయడమే తన ధ్యేయంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

నామినేషన్ల వద్ద గట్టి బందోబస్తు.. శాంతిభద్రతలపై పోలీసుల నిఘా

...ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు: డీఎస్పీ టీడీ ప్రసాద్, సీఐ వెంకటరమణ హెచ్చరిక



డి.హిరేహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): డి.హిరేహాల్ మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో నామినేషన్ల చివరి రోజు ఎంపీడీవో కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లను డీఎస్పీ టీడీ ప్రసాద్, రూరల్ సీఐ వెంకటరమణ పరిశీలించి, మండల కేంద్రంలో శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు. ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాట్లలో పాల్గొని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన భద్రతా చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీసు శాఖ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టిందన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు పోలీసుల తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. నామినేషన్ల సమయంలో ఎవరైనా అడ్డంకులు సృష్టించినా, అభ్యర్థులను బెదిరించినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని, వ్యక్తిగత విభేదాలను ఎన్నికల వివాదాలుగా మార్చుకోవద్దని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం, ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వదంతులను నమ్మి అనవసర వివాదాలకు దిగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి: నామినేషన్ల ప్రక్రియకు సహకరించిన నాయకులు, అభ్యర్థులు, ప్రజలు, మీడియా ప్రతినిధులకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పోలింగ్ రోజున కూడా ఇదే ప్రశాంత వాతావరణం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఎదురైతే పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ టీడీ ప్రసాద్, రూరల్ సీఐ వెంకటరమణ, ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి సూచించారు.

బత్తలపల్లి రాజకీయాల్లో బీఎస్పీ సంచలనం.

కింగ్‌మేకర్‌గా సాకే వినయ్ కుమార్!

ఐదు పంచాయతీల్లో మారిన రాజకీయ సమీకరణాలు.

ప్రధాన పార్టీలకు పెరిగిన పోటీ ఒత్తిడి

ధర్మవరం అక్టోబర్ 23 సీమ వార్త: శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండల రాజకీయాల్లో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) కొత్త రాజకీయ చర్చకు తెరలేపింది. ఇప్పటివరకు ప్రధానంగా తెలుగుదేశం పార్టీ (టీడీపీ), వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్సీపీ) మధ్యే పోటీ ఉంటుందనే అంచనాలున్న ప్రాంతంలో, బీఎస్పీ ఐదు పంచాయతీల్లో నామినేషన్లు దాఖలు చేయడంతో స్థానిక రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి, శ్రీ సత్యసాయి జిల్లా బీఎస్పీ అధ్యక్షుడు సాకే వినయ్ కుమార్ నేతృత్వంలో పార్టీ ఎన్నికల బరిలోకి దిగడం స్థానికంగా రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఐదు పంచాయతీల్లో బీఎస్పీ బరిలో ప్రధాన పార్టీలకు కొత్త సవాల్! బత్తలపల్లి మండలంలో బీఎస్పీకి రాజకీయ స్థానం కల్పించాలనే లక్ష్యంతో సాకే వినయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఐదు పంచాయతీల్లో నామినేషన్లు దాఖలు చేయడం ద్వారా బీఎస్పీ తన ఉనికిని ఎన్నికల బరిలో స్పష్టంగా చాటుతోంది. ఈ పరిణామం టీడీపీ, వైఎస్సార్సీపీ అభ్యర్థుల గెలుపు అంచనాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించేది కేవలం పార్టీ గుర్తులు, నాయకుల ప్రచారం మాత్రమే కాదు. అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, ప్రజలతో ఉన్న అనుబంధం, స్థానిక సమస్యలపై వారి స్పందన కూడా కీలక పాత్ర పోషిస్తాయి. ఈ నేపథ్యంలో బీఎస్పీ అభ్యర్థులు సాధించే ఓట్లు కొన్ని పంచాయతీల్లో పోటీ ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రజా సమస్యలపై పోరాటమే బీఎస్పీకి బలం! సాకే వినయ్ కుమార్ రాజకీయంగా ముందుకు రావడానికి ప్రధాన కారణాల్లో ప్రజా సమస్యలపై స్పందించడం, అధికారులను ప్రశ్నించడం, సామాజిక న్యాయం కోసం పోరాడడం ముఖ్యమైన అంశాలుగా ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు అణగారిన ప్రజల సమస్యలపై పార్టీ తరఫున గళమెత్తడం, న్యాయం కోసం అధికారుల వద్దకు వెళ్లడం ద్వారా ఆయనకు స్థానికంగా గుర్తింపు పెరిగిందని చెబుతున్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకోవడం ఎన్నికల్లో ఒక ముఖ్యమైన బలంగా మారవచ్చు. పార్టీ కార్యకలాపాలను కేవలం సమావేశాలకే పరిమితం చేయకుండా గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగితే, బీఎస్పీకి భవిష్యత్తులో మరింత రాజకీయ అవకాశాలు ఏర్పడతాయని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. బత్తలపల్లి మండలంలో బీఎస్పీ పోటీ చేయడం వల్ల ప్రధాన పార్టీల ఓట్ల సమీకరణాల్లో మార్పులు వచ్చే అవకాశంపై చర్చ సాగుతోంది. కొన్ని ప్రాంతాల్లో టీడీపీ ఓట్లపై, మరికొన్ని ప్రాంతాల్లో వైఎస్సార్సీపీ ఓట్లపై బీఎస్పీ ప్రభావం చూపవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందనేది అభ్యర్థుల బలం, స్థానిక సమస్యలు, ఓటర్ల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది. ప్రత్యేకంగా స్వతంత్ర రాజకీయ ఆలోచనలతో ఓటు వేయాలనుకునే ప్రజలు, సామాజిక న్యాయం కోసం పనిచేసే నాయకత్వాన్ని కోరుకునే వర్గాలు బీఎస్పీకి ఎంతవరకు మద్దతు ఇస్తాయనేది ఈ ఎన్నికల్లో ఆసక్తికర అంశంగా మారింది. బత్తలపల్లి మండలంలో ఎన్నికల పోటీ నేపథ్యంలో ఎంపీటీసీ స్థానాలపై కూడా రాజకీయ చర్చకు అవకాశం ఏర్పడింది. బీఎస్పీకి స్థానికంగా బలం ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ అభ్యర్థులకు గౌరవప్రదమైన రాజకీయ అవకాశం కల్పించాలనే అభిప్రాయాన్ని పార్టీ మద్దతుదారులు ముందుకు తెస్తున్నారు. ముఖ్యంగా ఒక ఎంపీటీసీ స్థానంలోనైనా బీఎస్పీ తన బలాన్ని నిరూపించుకునే అవకాశం రావాలని వారు




కోరుతున్నారు. అయితే ఏ పార్టీ ఎన్ని స్థానాలు గెలుస్తుంది, ఎవరు ఎవరికి మద్దతు ఇస్తారు అనే అంశాలపై ఇప్పుడే తుది నిర్ణయానికి రావడం సాధ్యం కాదు. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తిగా ఎదగాలంటే బీఎస్పీ తన ఓటు బలాన్ని క్షేత్రస్థాయిలో నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఐదు పంచాయతీల్లో నామినేషన్లతో బీఎస్పీ ఎన్నికల బరిలోకి రావడం పార్టీకి ఒక రాజకీయ అవకాశంగా కనిపిస్తోంది. సాకే వినయ్ కుమార్ ప్రజా సమస్యలపై కొనసాగిస్తున్న పోరాటాన్ని ఓటర్లు ఎంతవరకు ఆదరిస్తారు, ఆ మద్దతు ఓట్లుగా ఎంతవరకు మారుతుంది అన్నదే కీలకం. బీఎస్పీ కొన్ని స్థానాల్లో గణనీయమైన ఓట్లు సాధించి, ప్రధాన పార్టీల మధ్య విజయ మార్జిన్లను ప్రభావితం చేయగలిగితే, బత్తలపల్లి మండల రాజకీయాల్లో కింగ్‌మేకర్‌గా నిలిచే అవకాశం ఉంటుంది. అదే సమయంలో పార్టీ అభ్యర్థుల గెలుపు అవకాశాలు కూడా వారి స్థానిక బలం, ప్రచారం, ప్రజల మద్దతుపై ఆధారపడి ఉంటాయి. బత్తలపల్లి రాజకీయాల్లో బీఎస్పీని ఇక విస్మరించలేని శక్తిగా నిలబెట్టాలనే లక్ష్యంతో సాకే వినయ్ కుమార్ ముందుకు సాగుతున్నారు.

మూడు పట్టణ స్థానిక సంస్థల్లో నామినేషన్ల గడువు పొడిగింపు



కడప, అక్టోబర్ 23, (సీమవార్త): కడప నగరపాలక సంస్థతో పాటు రాజంపేట, మైదుకూరు పురపాలక సంఘాల్లో నిర్దేశిత వార్డులకు నామినేషన్లు దాఖలు చేసేందుకు శనివారం మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఇచ్చినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కడపలో 11, రాజంపేటలో 11, మైదుకూరులో 32 వార్డులకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోందని పేర్కొన్నారు. గతంలో నామినేషన్లు వేయలేకపోయిన అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా కలెక్టరేట్‌లోనూ నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా సాగుతోందని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ సమన్వయంతో అవసరమైన సహకారం అందిస్తున్నామని చెప్పారు. భద్రతాపరమైన సమస్యలు ఎదురైతే పోలీసు నియంత్రణ గదిని సంప్రదించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.

రొల్ల కూటమి జెడ్పిటిసి అభ్యర్థి నామినేషన్ దాఖలు



మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండలం కూటమి జెడ్పిటిసి అభ్యర్థిగా బి శ్రావణి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. రొల్ల జడ్పిటిసిని ఎస్సీ మహిళకు కేటాయించడంతో ఉన్నత చదువులు చదివిన బి శ్రావణిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వీఎం పాండురంగప్ప, కో క్లస్టర్ కన్వీనర్ మారుతి ప్రసాద్ బి శ్రావణి తో చేరి శుక్రవారం పుట్టపర్తిలో నామినేషన్ దాఖలు చేశారు.

35 వ వార్డు సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తాను.

35వ వార్డ్ వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి.



ధర్మవరం అక్టోబర్ 23 సీమ వార్త: 35వ వార్డు సమస్యలను పరిష్కరించేలా తాను కృషి చేస్తానని ఆ వార్డు వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి కోటిరెడ్డి బాలిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా 35 వ వార్డులో వారు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ వార్డు ఎంతో అభివృద్ధికి రోజు కొన్నదన్న విషయం వారు ప్రజలకు గుర్తు చేశారు. కావున ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి నాకు మరోసారి సేవ కల్పించేందుకు అవకాశం ఇమ్మని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా వైయస్సార్ పార్టీ నాయకుడు కాచర్ల ఆంజనేయులు కూడా అత్యధిక ఓట్లతో గెలిపించాలని వారు కోరారు. ప్రజలు మీ ఇంటి బిడ్డగా నన్ను భావించి దీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సైకిల్ హోరు.. తాడిపత్రి వార్డుల్లో టీడీపీ ప్రచార జోరు

అభివృద్ధికి ఓటేద్దాం.. 23, 24 వార్డుల్లో టీడీపీ అభ్యర్థుల విస్తృత ప్రచారం



తాడిపత్రి అక్టోబర్ 23 సీమ వార్త: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి పట్టణంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా 23వ వార్డు టీడీపీ కౌన్సిలర్ అభ్యర్థి టింకర్ హబీబుల్లా మరియు 24వ వార్డు అభ్యర్థి టింకర్ హుస్సేన్ భాష ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి రేష్మా పర్వీన్ తో పాటు తమకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ అధ్యక్షుడు టాటా హాజీ, టైలర్స్ కాలనీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ, గతంలో జేసీ కుటుంబం చేసిన అభివృద్ధిని కొనసాగించేందుకే తాము పోటీ చేస్తున్నామని, తాడిపత్రి అభివృద్ధికి సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు.

ప్రతి అభ్యర్థికి నామినేషన్ అవకాశం కల్పించాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, (సీమవార్త): మండల పరిషత్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్లు దాఖలు చేసుకునేలా చర్యలు తీసుకుంటామని జమ్మలమడుగు ఆర్డీవో శిరీష తెలిపారు. శుక్రవారం ప్రొద్దుటూరు ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఆమె మీడియాతో మాట్లాడారు. ఎవరైనా అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నా, ఇబ్బందులకు గురిచేసినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. బాధితులకు పోలీసు రక్షణ కల్పించి నామినేషన్లు దాఖలు చేసేలా చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో శిరీష స్పష్టం చేశారు.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

-చేరువలో మహమ్మారిపై పోరాటం

-ప్రపంచ పోలియో నివారణ దినోత్సవ ప్రత్యేక కథనం

మిట్ట మహేష్ సీనియర్ జర్నలిస్ట్ పులివెందుల



పులివెందుల అక్టోబర్ 24 (సీమ వార్త): ?ప్రపంచ ఆరోగ్య రంగంలో సరికొత్త విప్లవానికి, మానవాళి ఐక్య పోరాటానికి ప్రతీకగా ప్రతీ సంవత్సరం అక్టోబర్ 24న ప్రపంచ పోలియో నివారణ దినోత్సవంజరుపుకుంటాం. ఐదేళ్ల లోపు చిన్నారుల భవిష్యత్తును అంధకారం చేస్తూ, పక్షవాతానికి గురిచేసే భయంకరమైన పోలియో వైరస్ మహమ్మారిని భూగోళం నుండి శాశ్వతంగా తరిమి కొట్టడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశం.

చారిత్రక నేపథ్యం:

?పోలియో వ్యాధికి వ్యతిరేకంగా మొట్టమొదటి సురక్షితమైన, సమర్థవంతమైన వ్యాక్సిన్‌ను కనుగొన్న ప్రముఖ వైద్య శాస్త్రవేత్త డాక్టర్ జోనాస్ సాల్క్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 'రొటరీ ఇంటర్నేషనల్' చొరవతో ప్రారంభమైన ఈ అవగాహన ప్రచారం, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్, వివిధ దేశ ప్రభుత్వాల భాగస్వామ్యంతో మహోద్యమంగా మారింది.

భారత్ సాధించిన విజయం:

ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యధిక పోలియో కేసులు నమోదైన మన భారతదేశం, పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం మరియు ఆరోగ్య కార్యకర్తల అంకితభావంతో పోలియోను పూర్తిగా జయించింది. 2014 మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ దక్షిణ ఆసియా ప్రాంతంతో పాటు భారత్‌ను "పోలియో రహిత దేశం"గా అధికారికంగా ప్రకటించింది. గత దశాబ్ద కాలంగా మన దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడం మన ప్రజారోగ్య వ్యవస్థ సాధించిన మహత్తర విజయం.

ఇంకా ముగియని పోరాటం:

ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులు 99శాతం పైగా తగ్గిపోయినప్పటికీ, కొన్ని పొరుగు దేశాల్లో ఇంకా వైరస్ ఆనవాళ్లు మిగిలే ఉన్నాయి. సరైన రవాణా సౌకర్యాలు లేకపోవడం, కొన్ని ప్రాంతాల్లో టీకాలపై అపోహలు ఉండటం వల్ల ముప్పు పూర్తిగా తొలగిపోలేదు. ప్రపంచంలో ఏ ఒక్క మూలన పోలియో ఉన్నా, అది మిగిలిన ప్రపంచ చిన్నారులకు ప్రమాదకరమే.

ప్రతి ఒక్కరి బాధ్యత:

ఐదేళ్ల లోపు పిల్లలందరికీ క్రమం తప్పకుండా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి. ?పరిశుభ్రత తప్పనిసరి: పోలియో వైరస్ నీరు, ఆహారం, అపరిశుభ్ర వాతావరణం ద్వారా వ్యాపిస్తుంది కాబట్టి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో టీకాల ప్రాముఖ్యతపై అవగాహన పెంచాలి. ?"ఒకే ఒక్క చుక్క... ఒక జీవితానికి రక్షణ" అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని, భావి తరాలకు పోలియో రహిత, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని అందించడానికి పునరంకితం కావడమే ఈ దినోత్సవ నిజమైన సందేశం!

మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

-- ముస్లింలను కోరిన ఎమ్మెల్యే సురేంద్రబాబు



కళ్యాణదుర్గం, అక్టోబర్ 23 సీమవార్త కళ్యాణ్ దుర్గం మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి సాగుతున్న కృషిని గుర్తించి మున్సిపల్ ఎన్నికలలో టిడిపి చైర్పర్సన్ అభ్యర్థి కౌన్సిలర్లను గెలిపించడంలో ముస్లిం సోదరులు మద్దతు ఇచ్చి సహకరించాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం టీ సర్కిల్ మసీదు వద్ద ప్రార్థన అనంతరం ముస్లిం మత పెద్దలను ముస్లిం సోదరులను కలుసుకొని పరస్పరం ఆలింగణాలతో అభివందనాలు తెలుపుకున్నారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో గత ప్రభుత్వ పాలనలో ఆగిపోయిందని, కళ్యాణదుర్గం మున్సిపాలిటీని జిల్లాకే తల మాణికంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని అభ్యర్థించారు. ఇప్పటికే పట్టణ ప్రజల కోసం అద్భుతమైన నగరవనాన్ని రూపొందించామని, రోడ్డు డివైడర్లలో ఆక్సిజన్ ఇచ్చే ప్రత్యేక చెట్లను నాటామని విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని ఇంకా ప్రధానకోడీలలో టవర్ క్లాక్ నిర్మాణం ఇంటింటికి కులాయి మున్సిపాలిటీ ప్రతివీధిలోను సిమెంట్ రోడ్లు మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ ఇలాంటి అనేక కార్యక్రమాలు అమలు చేయాలంటే మున్సిపాలిటీ పాలకవర్గం అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి చైర్పర్సన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు, ముస్లిం మతపెద్ద జియావుద్దీన్ పాల్గొన్నారు

ఎన్నికల బరిలో ప్రతి అభ్యర్థికి పోలీసుల అండ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 23, (సీమవార్త): మండల పరిషత్ ఎన్నికల్లో అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని డీఎస్పీ బాలస్వామి రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక హౌసింగ్ బోర్డులోని ఎంపీడీవో కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను సహించేది లేదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే బాధితులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, వారికి తక్షణ రక్షణ కల్పించి నామినేషన్లు దాఖలు చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించే వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని డీఎస్పీ బాలస్వామి రెడ్డి కోరారు.

చివరి రోజు నామినేషన్ వేసిన వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి.

:-చల్లా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి.



పెనుకొండ అక్టోబర్ 22 సీమవార్త. పెనుకొండ మండల వైకాపా జడ్పీటీసీ అభ్యర్థి చల్లా సువర్ణసూర్యప్రకాష్ రెడ్డి శుక్రవారం నామినేషన్ దాకలు చేసారు. పెనుకొండ నుంచి పార్టీ శ్రేణులతో కలసి జిల్లా కేంద్రమైన పుట్టపర్తికి తరలి వెళ్లారు. అనంతరం ఆమె తన నామినేషన్ పత్రాలను జడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు.వైకాపా అధ్య క్షులు జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు, నియోజక వర్గ సమన్వయకర్త ఉషశ్రీచరణ్ తనపై నమ్మకం ఉంచి టికెట్ ఇవ్వడం సంతోష కరమని ఆమె నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు. ప్రజలు,పార్టీ శ్రేణుల అండదండలతో బారీ మెజార్టీ తో గెలుస్తామని తెలియజేశారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



టి సుండుపల్లి అక్టోబర్ 23సీమ వార్త మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల మడితాడు విద్యార్థి షేక్ ఉమర్ సాఫ్ట్ బాల్ అండర్-13 రాష్ట్ర జట్టులో చోటు దొరికింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ అబీదుల్లా తెలిపారు. ఈ నెల 19 వ తేదీ విజయవాడలో జరిగిన జాతీయ స్థాయి ఎంపికలో సాఫ్ట్ బాల్ ఆంధ్రప్రదేశ్ జట్టుకు ఎంపిక కావడం జరినది. ఈనెల 28, 29, 30 తేదీలలో మహారాష్ట్ర రాష్ట్రంలోని షిరిడి నగరంలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని ప్రధాన ఉపాధ్యాయులు షేక్ అబీదుల్లా క్రీడాకారుడుని అభినందించారు అలాగే ఎస్టియు రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ షేక్ ఆరిఫుల్లా, ఫిజికల్ డైరెక్టర్ శివాజీ నాయక్ తెలిపారు.

యూనియన్ బ్యాంకు నూతన మేనేజర్ గా పులి నరేష్....



తనకల్లు, అక్టోబర్ 24 సీమ వార్త న్యూస్.. తనకల్లు మండల పరిది లోని బాలసముద్ర బ్రాంచ్ కొక్కంటి క్రాస్ యూనియన్ బ్యాంకు నూతన మేనేజర్ గా పులి నరేష్ బాధ్యతులు చేపట్టారు.గతములో ఇక్కడ పని చేసే మేనేజర్ కదిరికి బదిలీగా ఈయన ఈ బ్రాంచుకు మేనేజర్ గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతములో నేను కదిరి యూనియన్ బ్యాంకు కదిరి బ్రాంచ్ లో అసిస్టెంట్ మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తూ బదిలీ పై మేనేజర్ గా ఈ బ్రాంచ్ కు రావడం జరిగింది అని అన్నారు. వినియోగ దారులకు అందరికి అందుబాటులో ఉంటూ ప్రతి వినియోగ దారుని బ్యాంకు సేవలు అందె విదంగా చేసి బ్యాంకు లావాదీవీలను పెంచుటకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

అయోడిన్ లోపంపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన



బొమ్మనహాళ్, అక్టోబర్ 23 (సీమవార్త): బొమ్మనహాళ్ మండల కేంద్రంలోని ఆర్‌డీటీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని వైద్యాధికారి డాక్టర్ బోడ వినీత ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సందర్శించి, ప్రజలకు అయోడిన్ లోపం వల్ల కలిగే అనర్థాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ బోడ వినీత మాట్లాడుతూ, అయోడిన్ శరీరానికి ఎంతో అవసరమని, అయోడిన్ లోపం వల్ల గాయిటర్ (గొంతు వాపు), థైరాయిడ్ గ్రంథి పనితీరులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నపిల్లలు అయోడిన్ లోపం బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అయోడిన్ కలిగిన శుద్ధి చేసిన అయోడైజ్డ్ ఉప్పును మాత్రమే వినియోగించాలని, స్ఫటిక ఉప్పులో అయోడిన్ ఉందని నిర్ధారించుకోకుండా వాడకూడదని తెలిపారు.అయోడిన్ లోపం వల్ల పిల్లల్లో ఎదుగుదల మందగించడం, మేధో వికాస సమస్యలు, వినికిడి లోపం, తీవ్రమైన సందర్భాల్లో శారీరక ఎదుగుదలపై ప్రభావం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా ఉప్పును పరీక్షించి చూపిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రంలో టీవీ ద్వారా అయోడిన్ ప్రాముఖ్యతను తెలియజేసే వీడియోను కూడా ప్రదర్శించారు.అనంతరం ఆర్‌డీటీ కాలనీలోని కిరాణా దుకాణాన్ని సందర్శించి, అక్కడ విక్రయించే ఉప్పును పరీక్షించి, అయోడిన్ కలిగిన ఉప్పు వినియోగంపై దుకాణదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ ఎన్. ఈశ్వరయ్య, ఏఎన్ఎం భాగ్యశ్రీ, ఆశా కార్యకర్తలు మధులత, శివమ్మ, అంగన్‌వాడీ కార్యకర్త శైలజ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా బీటెక్ రవి ఇంటింటి ప్రచారం



పులివెందుల అక్టోబర్ 23 (సీమ వార్త): పులివెందుల మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి తూగుట్ల గీత కుమారితో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి శు క్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 26వ వార్డు కూటమి అభ్యర్థి కదిరి లక్ష్మీదేవి 23వ వార్డు కూటమి అభ్యర్థి బి. కమలమ్మ తరఫున వార్డుల్లో పర్యటిస్తూ, ప్రజలను కలిసి కూటమి అభ్యర్థులకు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. పులివెందుల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

పులివెందులలో వైయస్ మనోహర్ రెడ్డి విస్తృత ప్రచారం



పులివెందుల అక్టోబర్ 23 (సీమ వార్త): పులివెందుల పట్టణంలో వైసీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి వైసీపీ చైర్ పర్సన్ అభ్యర్థి వైయస్ ప్రమీలను గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎస్బిఐ, చౌడమ్మ వీధి, వెంకట సాయి నగర్ ప్రాంతాలలో ఆయా ప్రాంత ప్రజలను కలుసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చైర్పర్సన్ అభ్యర్థి ప్రమీల తో పాటు వైయస్ కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్ శిల్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు

లింగదహాల్‌లో తిప్పేస్వామి ఇంటింటి ప్రచారం

టీడీపీకి మద్దతుగా ఓటు వేయాలని అభ్యర్థి విజ్ఞప్తి



బొమ్మనహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బొమ్మనహాల్ మండలం లింగదహాల్ గ్రామంలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి జి. తిప్పేస్వామి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుసుకుంటూ తనకు మద్దతు తెలిపి, అమూల్యమైన ఓటుతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా గ్రామస్థులతో మాట్లాడి తన అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో తనను ఆదరించి ఎంపీటీసీగా అవకాశం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో నాగేంద్ర, రాజేష్, అంజి, జయరాములు, నరిగప్ప, గోపాల్, వన్నూరుస్వామి, బిస్కెట్ రాజు, బాబాయ్, కావలి వన్నూరుస్వామి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ గెలుపే లక్ష్యంగా.. మాన్యంలో విస్తృతంగా ప్రచారం చేసిన మాజీ కౌన్సిలర్



తాడిపత్రి అక్టోబర్ 23 సీమ వార్త: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ ఆంజనేయస్వామి మాన్యంలో మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున పర్యటించారు. మొదటి నుండి జేసీ కుటుంబానికి అత్యంత ఆప్తుడిగా ఉన్న ఆయన ఇంటింటికీ తిరిగి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కత్తి రామాంజినేయులు, ఆంజనేయస్వామి మాన్యం, హరిజనవాడ తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీ కుటుంబం తాడిపత్రికి చేసిన అభివృద్ధిని గుర్తుచేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

బొమ్మనహాల్‌లో ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ టి డి ప్రసాద్

బొమ్మనహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): బొమ్మనహాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ నామినేషన్ కేంద్రాన్ని డీఎస్పీ టీ.డీ. ప్రసాద్, సీఐ వెంకటరమణ పరిశీలించారు. ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియలో మూడవ రోజు భాగంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అభ్యర్థులు తమ తమ పార్టీల తరఫున నామినేషన్లు దాఖలు చేశారు.నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బొమ్మనహాల్ ఎస్సై నబీ రసూల్ ఆధ్వర్యంలో పోలీసులు పకడ్బందీగా బందోబస్తు నిర్వహించారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించారు

బొమ్మనహాల్‌లో మూడు రోజుల్లో 91 ఎంపీటీసీ నామినేషన్లు

బొమ్మనహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): బొమ్మనహాల్ మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి మూడు రోజులపాటు నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో మొత్తం 91 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. గోపాల్ నాయక్, ఏఆర్ఓ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్ తెలిపారు.పార్టీల వారీగా దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ నుంచి 40, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 44, జనసేన పార్టీ నుంచి 3, స్వతంత్ర అభ్యర్థులుగా 3, సీపీఐ నుంచి 1 నామినేషన్ దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు.

రేపు నామినేషన్ల పరిశీలన

ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా అక్టోబర్ 24వ తేదీ ఉదయం 8 గంటలకు బొమ్మనహాల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) నిర్వహించనున్నట్లు రిటర్నింగ్ అధికారి బి. గోపాల్ నాయక్ తెలిపారు. ఇప్పటివరకు నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు, వారి ప్రతిపాదకులు నిర్ణీత సమయంలో హాజరుకావాలని తెలిపారు.

ఎన్.పి. కుంట మండలంలో నేడు హరీష్ రెడ్డి విస్తృత ప్రచారం.....

జడ్పీటీసీ అభ్యర్థి అనురాధమ్మ, ఎంపీటీసీ అభ్యర్థి రంగం రెడ్డి భగవద్గీతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం.....



నంబులపూలకుంట:అక్టోబర్ 23 (సీమవార్త):నంబులపూలకుంట మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా శనివారం విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలు, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటింటి ప్రచారం చేపట్టేందుకు నాయకులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఎన్.పి. కుంట మండల కన్వీనర్ రంగారెడ్డి, సీనియర్ నాయకుడు బాలకృష్ణ యాదవ్, జడ్పీటీసీ అభ్యర్థి అనురాధమ్మ, ధనియాన్ చెరువు ఎంపీటీసీ అభ్యర్థి రంగం రెడ్డి భగవద్గీత తదితరులు పాల్గొననున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలను నేరుగా కలుసుకుని, పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జడ్పీటీసీ అభ్యర్థిగా అనురాధమ్మను, ఎంపీటీసీ అభ్యర్థిగా రంగం రెడ్డి భగవద్గీతను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయనున్నారు. ఎన్ పి కుంట మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశ్రమ వాసులకు వస్త్ర దానం



పులివెందుల అక్టోబర్ 23 (సీమ వార్త) పులివెందుల పట్టణ శివారులోని లీలావతి ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమంలో శుక్రవారం ఆశ్రమ వాసులకు వస్త్ర దానంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పులివెందులకు చెందిన మిట్ట లక్ష్మీదేవి రామ్మోహన్ రావు దంపతుల వివాహ మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పెళ్లిరోజున ఆశ్రమ వాసులకు వస్త్రాలను అందజేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తమ పెళ్ళి రోజున ఇలాంటి సామాజిక సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో లక్ష్మీదేవి రామ్మోహన్ రావు ల కోడలు లక్ష్మి శిరీష కుమారుడు లోకేష్, అలాగే మనవరాలు గంగా వేదశ్రీ, సోదరుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎం.పీ.టీ.సీ.అలాగే జడ్ పి టి సి స్థానాలకు ముగిసిన నామినేషన్ల పర్వం.

మొత్తం 68 నామినేషన్లు దాఖలు.

13 ఎంపీటీసీ స్థానాలకు గాను ఒక్కటి టీడీపీ ఎం పి టి సి ఏకగ్రీవం.---ఆర్. ఓ.సూర్యనారాయణ.



చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 23 (సీమ వార్త): స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగ చెన్నె కొత్తపల్లి మండలంలో ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు మూడో రోజులపాటు జరిగిన నామినేషన్ల దాఖల సమయంలో మొత్తం 68 నామినేషన్ లో దాఖలు అయ్యాయని ఆర్. ఓ సూర్యనారాయణ అన్నారు. ఆఖరి రోజు అయిన శుక్రవారం రోజు టిడిపి తరపున 16 వైసీపీ తరపున ఒకటి చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి మూడు రోజుల నుండి మొత్తం 68 నామినేషన్లు దాఖలు కాగా వీటిలో 51 టిడిపి పార్టీ తరపున ఎంపీటీసీలుగా అభ్యర్థులు దరఖాస్తు చేశారు అలాగే వైసిపి తరపున ఎంపీటీసీలుగా 15 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు అలాగే స్వతంత్ర అభ్యర్థులు ఇరువురు ఎంపీటీసీ స్థానాల కోసం నామినేషన్లను దాఖలు చేశారు మొదటి రోజైన బుధవారం 17, గురువారం 34 శుక్రవారం 17 మొత్తం 68 నామినేషన్లు దాఖలు చెన్నె కొత్తపల్లి మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాలకు గాను చెన్నె కొత్తపల్లి 2 వ ఎంపిటిసి అభ్యర్థి నాగరాజు ఏకగ్రీవంగా ఎంపీటీసీగా ఎన్నికయ్యారు అదేవిధంగా మండలంలోని ప్యాధిండీ గ్రామానికి చెందిన టీడీపీ మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి భార్య ఎం శివలక్ష్మి టీడీపీ తరపున జడ్పిటిసి అభ్యర్థిగా కొత్తచెరువులోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.అలాగే వైసిపి పార్టీ తరపున వెంకటం పల్లి గ్రామానికి చెందిన ఆర్.సత్యనారాయణ రెడ్డి భార్య రెడ్డిమిగారి హేమలత నామినేషన్ దాఖలు చేశారు.అలాగే జనసేన పార్టీ తరపున ఇటికోటి క్రాంతి కుమార్ భార్య కూడా జడ్ పి టీ సి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసింది.శుక్రవారంతో నామినేషన్ల పర్వం ముగిసింది.

లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు రంజాన్ ఆధ్వర్యంలో నిరంతరం రక్తదానం



గుంతకల్ అక్టోబర్ 23 సీమా వార్త శుక్రవారం అనంతపురంలో కిమ్స్ సావేరా హాస్పిటల్ నందు శివరామకృష్ణ అనే పేషెంట్ కు బి పాజిటివ్ రక్తం అవసరమశీ కాగా గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ ని సంప్రదించగా,రక్తదాత బి పాజిటివ్ అనంతపురం అబ్దుల్ ఘనికి సమాచారం ఇవ్వగా అతను ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే శ్రీనిత బ్లడ్ బ్యాంక్ కి వచ్చి రక్తదానం చేశాడు రక్తదానం చేసిన అబ్దుల్ ఘని కి మా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ తరపున నిండా నూరేళ్లు ఆయుషు ఆరోగ్యం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న లెజెండ్ టీం ఈ రంజాన్ మాట్లాడుతూ రక్తదానం చేద్దాం నిండు నూరేళ్ల జీవితాన్ని కాపాడుదాం, ప్రతి ఇంటింటికి ఒక రక్తదాత కావాలి, అని అన్నారు.

21వార్డు సమస్యల పరిష్కారమే లక్ష్యం.

:-ప్రజలే నాకు అండ.

:-అవకాశం కల్పించాలని ఓటర్లను కోరుతున్న దారపనేనిరామలింగ.



పెనుకొండ అక్టోబర్ 22 సీమవార్త. నగరపంచాయితీ ఎన్నికల్లో 21వ వార్డు నుంచి పోటీ చేస్తున్న దారప నేని రామలింగ ఆల్వీన్ కాలని ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్నారు.వార్డు ప్రజలే తనకు మద్దతుగా నిలుస్తున్నారని పేర్కుంటూ ముందుకు సాగుతున్నారు.ప్రజాసమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తా నన్నారు.వార్డు లో ప్రజలతో మమేకమౌతూ వారి సమస్య లు తెలుసుకుంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.వార్డు లో ఉన్న సమస్య లు తెలుసుకుంటు వాటిని గుర్తిస్తు వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.గతంలో వైసిపి నాయకుల వల్ల వార్డు లో అభివృద్ధి జరగలేదన్నారు.నాకు అవకాశం కల్పిస్తే సేవాభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందేందుకు కృషి చేస్తానన్నారు.స్థానిక సమస్య ల పరిష్కారం పై దృష్టి పెడుతూ ఓటర్లను కలుస్తున్నారు.వార్డు ను అభివృద్ధి బాటలో నడిపించాలనే సంకల్పం తో ముందుకు కదులు తున్నారు.

బదిలీ పై వెళుతున్న మేనేజర్ ను సన్మానించిన యూనియన్ బ్యాంకు సిబ్బంది....



తనకల్లు, అక్టోబర్ 24 సీమ వార్త న్యూస్.... తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ బాలసముద్రం బ్రాంచ్ యూనియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు రెడ్డి మేనేజర్ గా విధులు నిర్వహిస్తు బదిలీ పై కదిరి యూనియన్ బ్యాంకు కు వెళ్లడం జరిగింది. ఆయనకు బ్యాంకు సహచర సిబ్బంది సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయనకు పూలమాలలతో, శాలువ లతో ఘనంగా సన్మానించడం జరిగింది. బ్యాంకు వినియోగ దారులు పూల మాలతో సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సహచర సిబ్బంది మాట్లాడుతూ మేనేజర్ మృదు స్వభావి, తోటి సిబ్బందితో ఆయన ఎంతో ఉన్నతంగా ఉంటూ బ్యాంకు సేవలు నిర్వతించే వారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ పి నరేష్, అసిస్టెంట్ మేనేజర్స్ విక్రమ్, నవీన్ క్యాషియర్ సాయి తేజ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, బాబ్జాన్, వాసుదేవచారి, ఆదినారాయణ,బ్యాంకు వినియోగదారులు బాగేపల్లి అశోక్, మాజీ సర్పశీచ్ గోవిందు, సిద్దారెడ్డి, మురళీధర్, మహబూబ్ బాషా,మునీర్, మహేష్, కార్తిక్, పారేష్, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర నగర పంచాయతీలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం జోరు

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి, గెలుపే ధ్యేయంగా మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ప్రచారం



మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త మున్సిపల్ చైర్మన్ జనసేన అభ్యర్థి గుండుమల శారద రాధాకృష్ణ శుక్రవారం పెనుగొండ రోడ్డు, మాత స్కూల్, కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెండేళ్లలో మడకశిర పట్టణంలో అనేక అభివృద్ధి పనులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగాయని ప్రజలకు వివరిస్తూ ఇప్పుడు జరుగు మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ అభ్యర్థి జనసేన గాజు గుర్తుకు ఒక ఓటు , వార్డు కౌన్సిలర్ సైకిల్ గుర్తుకు ఒక ఓటు వేసి వేయించి గెలిపించాలని కొరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉమా శంకర్, మాజీ వైస్ చైర్మన్ హనుమంతు, తిమ్మరాజు, కీర్తి క్రిష్ణ పుట్టకామప్ప, జుంజప్ప, బళ్లారి కిట్టప్ప, కంప్యూటర్ సామి, రామ్ లింగప్ప, కూటమి నాయకులు పాల్గొన్నారు.

31 మరియు 32వ వార్డులో పర్యటించిన గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి యశోద

గ్యారీ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులు శుభాకాంక్షలు తెలిపారు



గుంతకల్ అక్టోబర్ 23 సీమా వార్త గుంతకల్లు పట్టణం శుక్రవారం సాయంత్రం తెదేపా కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించలని గుంతకల్లు మున్సిపల్ టీడీపీ కూటమి చైర్మన్ అభ్యర్థి యశోద మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 31వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బోయ నందీశ్వర్ మరియు 32వార్డు టీడీపీ కూటమి కౌన్సిలర్ అభ్యర్థి చాకలి సుజాత(సి. కళ్యాణ్) గారితో కలిసి వార్డులలో విస్తృత పర్యటన చేశారు. గ్యారీ కార్యక్రమంలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.చంద్రబాబు లోకేష్ బాబు ఆశీస్సులతో మన గుంతకల్లు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకుందామని, నవంబర్ 1వ తేదీన జరిగే ఎన్నికల్లో చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థులకు మీ అమూల్యమైన రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో 31 మరియు 32వ వార్డు తెదేపా నాయకులు కూటమి పార్టీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండలో చివరి రోజు ప్రశాంతంగా నామినేషన్లు.

:-పరిశీలించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్.



పెనుకొండ అక్టోబర్ 23 సీమవార్త. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం లో శుక్రవారం ఎంపీటీసీ ల నామినేషన్ ల ప్రక్రీయ చివరి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా నామినేషన్ లు వేస్తున్న ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పరిశీలించారు.మండల వ్యాప్తంగా 8 ఎంపీటీసీ లు ఉండగా వైఎస్సార్ కు 24,టీడీపీ కి21,జనసేన కు1,ఇండిపెండెంట్లు2,మండల వ్యాప్తంగా 48 నామినేషన్ లు వేసినట్లు సంబందిత అధికారులు తెలియజేశారు.


ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.....

59 నామినేషన్లు వేసిన వివిధ పార్టీ అభ్యర్థులు.....



నంబుల పూలకుంట: అక్టోబర్ 23 (సీమవార్త): నంబులపూలకుంట మండలం ఒక జడ్పిటిసి స్థానానికి9 ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం తో ప్రశాంతంగా ముగిసింది. ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు మూడు రోజులు పాటు జరిగిన నామినేషన్లు దాఖల సమయంలో మొత్తం 59 నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం నామినేషన్లు వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలా చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ స్వామి నాయక్, ఎంపీడీవో పార్థసారథి, డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి లు తెలిపారు.జడ్పిటిసి స్థానానికి తేదేపా అభ్యర్థి పోరెడ్డి రాజమ్మ, వైకాపా అభ్యర్థి ముసలి రెడ్డి గారి అనురాధమ్మ, నామినేషన్లు దాఖలు చేశారు. 9 ఎంపీటీసీ స్థానాలకు తెదేపా 24,వైకాపా 31,జనసేన 2, ఇండిపెండెంట్ 2 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మూడు రోజులు పాటు నామినేషన్ ప్రక్రియ మండల పరిషత్ కార్యాలయంలో ప్రశాంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనం చోటు చేసుకోకుండా ఎస్సై కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

కురవల్లి టిడిపి అభ్యర్థిగా ఎం భాగ్యమ్మ నామినేషన్



బొమ్మనహాల్ , అక్టోబర్ 23(సీమ వార్త) బొమ్మనహాల్ మండల పరిధిలో కురువల్లి గ్రామ స్థానిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీగా నామినేషన్ దాఖలు చేశారు టిడిపి తరపున ఎన్నికలు భారీలో నిలిచెందుకు వారు నామినేషన్ పత్రాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో జి ధనుంజయ రెడ్డి ,సి చంద్రశేఖర్ రెడ్డి, జి చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, ప్రభయ్ స్వామి, విరుపాక్షి ,ఎం రామాంజనేయులు, వనరున్నూరు స్వామి, ఎం వనజాక్షి, తిప్పేస్వామి, హనుమంత రెడ్డి, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొని అభ్యర్థికి మద్దతు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన జడ్పిటిసి మరియు ఎంపీటీసీ నామినేషన్లు.....



గాండ్లపెంట అక్టోబర్ 23 సీమ వార్త.... మండల ప్రదేశిక ఎన్నికలలో జడ్పిటిసి ఎంపీటీసీ నామ పత్రాల స్వీకరణ ప్రశాంతంగా ముగిసింది. చివరి రోజు ఆర్ ఓ మోహన్ రామ్ , ఏ ఆర్ ఓ సునీత నామ పత్రాలు స్వీకరించారు. ఎస్ ఐ సుమతి పోలీస్ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయం వద్ద మూడంచెల భద్రతా చర్యలు చేపట్టి నామినేషన్ వేసే అభ్యర్థులకు సూచనలు చేశారు. మండల వ్యాప్తంగా ఏడు ఎంపీటీసీ స్థానాలు ఉండగా మొదటి రోజు బుధవారం 7 నామ పత్రాలు, రెండవ రోజు గురువారం 24 నామ పత్రాలు , మూడవరోజు శుక్రవారం 26 నామ పత్రాలు దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 57లో తెదేపా 23, వైకాపా24 , జనసేన 6, కాంగ్రెస్ 1 , భాజపా 2, సిపిఐ 1 నామినేషన్లు వేశారు.

మూడో రోజు ప్రశాంతంగా ఎంపీటీసీ నామినేషన్లు

బొమ్మనహాళ్, అక్టోబర్ 23 (సీమవార్త): బొమ్మనహాళ్ మండలంలో ఎంపీటీసీ స్థానాలకు మూడో రోజు శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో మొత్తం 24 నామినేషన్లు స్వీకరించినట్లు మండల రిటర్నింగ్ అధికారి గోపాల్ నాయక్, ఏ ఆర్ ఓ విజయభాస్కర్ తెలిపారుపార్టీల వారీగా దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ నుంచి 12, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 9, జనసేన పార్టీ నుంచి 1, స్వతంత్ర అభ్యర్థులుగా 2 నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 24 నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల పర్వం,

చివరి రోజున 19 నామినేషన్లు దాఖలు,



తాడిమర్రి అక్టోబర్ 23 (సీమ వార్త) మండలంలో గత మూడు రోజుల పాటు పగడ్బందీగా నిర్వహించినఎంపీటీసీ నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగిసింది. నామినేషన్ల చివరి రోజున వివిధ పార్టీలను తరపున సుమారు 19 మంది అభ్యర్థులు తమనామినేషన్ లను దాఖలు చేసినట్లు ఆర్వో శ్రీనివాసులు తెలిపారు. నామినేషన్లు సమయం ముగిసేసరికి మొత్తం తొమ్మిది ఎంపీటీసీ స్థానాల నుండి 50 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. చివరి రోజైన శుక్రవారం కూటమి తరపున 14, వైసీపీ తరపున 4, ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఒకరు నామినేషన్ దాఖలు చేశారు. ఎం అగ్రహారం ఎంపీటీసీ స్థానం నుండి కూటమి అభ్యర్థిగా ముసుగు శ్రీనివాసులు తమ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం మీద నామినేషన్ల పర్వం ప్రశాంతంగా ముగియడంతో అధికారులు మండల ప్రజలు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఊపిరి పీల్చుకున్నారు. నేడు మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్ల పరిశీలన జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

మా అభ్యర్థి గెలుపు ఖాయం: ఎమ్మెల్యే వెంకటేష్.



పావగడ: అక్టోబర్ 23 సీమవార్త. పావగడ:: ఆగ్నేయ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి శశి హులికుంటెమఠ్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్ తెలిపారు. పట్టణంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ చేసిన అభివృద్ధి పనులు మా అభ్యర్థికి శ్రీరామరక్ష. ఈ శాసనమండలి ఎన్నికతో మొదలై రాబోయే తా.పం, జి.పం, గ్రా.పం, పురసభ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులే గెలుస్తారు' అని అన్నారు. 'తాలూకాలో జేడీఎస్, బీజేపీ వల్ల మాకు ఎలాంటి ఇబ్బంది లేదు. అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేస్తారు. ప్రతిపక్షాలు ఎన్ని అబద్ధపు ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మరు. మా నాన్నగారు, నేను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధిని ప్రజలు గమనించారు' అని తెలిపారు. సమావేశంలో నగర బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదేశ్ బాబు, గ్రామీణ బ్లాక్ అధ్యక్షుడు రామాంజినప్ప, మాజీ పురసభ అధ్యక్షులు శంకరరెడ్డి, పి.హెచ్.రాజేష్, మాజీ ఏపీఎంసీ అధ్యక్షుడు ఎన్.రవి, ఆర్.ఎ.హనుమంతరాయప్ప, ఆదినారాయణప్ప, గుమ్మఘట్ట శ్రీనివాస్, ఈశ్వర్, పీఎల్డీ బ్యాంక్ అధ్యక్షుడు శేషగిరి, విశ్రాంత ఉపాధ్యాయుడు నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు. ఎన్డీఏ అభ్యర్థి గెలుపు ఖాయం: ఆర్.సి.అంజనప్ప. జిల్లా జేడీఎస్ మాజీ అధ్యక్షుడు ఆర్.సి.అంజనప్ప మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా బీజేపీ అభ్యర్థి, పదేళ్లుగా జేడీఎస్ అభ్యర్థి ఈ నియోజకవర్గంలో గెలుస్తున్నారని, ఈసారి కూడా ఎన్డీఏ అభ్యర్థి కే. ఎం సురేష్ గెలుపు ఖాయమని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎం.తిమ్మరాయప్ప, నేతలు రాజశేఖర్, బలరాంరెడ్డి, మను మహేష్, బీజేపీ నేతలు జి.టి.గిరీష్, సూర్యనారాయణ్, బ్యాడనూరు శివు తదితరులు పాల్గొన్నారు.

టి.వి.ఎస్ ద్విచక్రవాహనాన్ని డి కొట్టిన కారు. ఇద్దరికీ గాయాలు.





చెన్నేకొత్తపల్లి అక్టోబర్ 23 (సీమ వార్త): టి వి ఎస్ ద్విచక్రవాహనాన్ని డి కొట్టిన కారు ఈ సంఘటనలో ఇద్దరు గాయాలు కు గురైన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లో చోటు చేసుకుంది.వివరాల మేరకు వెంకటంపల్లికి చెందిన పెద్ద ముత్యాల రెడ్డి భూమి పనుల విషయమై స్వగ్రామం నుండి మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి లోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్ళారు.అక్కడ పని ముగించుకొని ,సీనియర్ డాక్యుమెంట్ రైటర్ అజాద్ ను కూడా తన టి వీ ఎస్ ద్విచక్ర వాహనంలో వెనుకాల ఎక్కించుకొని చెన్నేకొత్తపల్లి లోకి జాతీయ రహదారి పై వస్తుండగా అనంతపురం వైపు నుండి బెంగళూరు వైపు వెళ్తున్న కె. ఏ.09 ఎం. కె.1740 నంబర్ గల షిఫ్ట్ కారు.ముందు వెళ్తున్న టి.వి ఎస్ ను డి కొట్టింది. ఈ సంఘటనలో పెద్ద ముత్యాల రెడ్డి కి అలాగే అజాద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానికులు గమనించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకెళ్లారు.అజాద్ ను మెరుగైన వైద్య చికిత్స ము కొరకు అనంతపురం ప్రవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.పెద్ద ముత్యాలరెడ్డి కి తలకు గాయం అయ్యింది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

14 ఎంపిటిసి స్థానాలకు 75 నామినేషన్లు



సోమందేపల్లి అక్టోబర్ 23 సీమ వార్త సాయంకాలం మండలంలో మూడు రోజుల్లో 14 ఎంపిటిసి స్థానాలకు మొత్తం 75 నామినేషన్లు దాఖలు అయ్యాయి. పార్టీల వారికి వివరాలుటీడీపీ - 28, వైసీపీ 42,జనసేన 4,కాంగ్రెస్ 1: మొత్తం : 75

పెనుకొండ సబ్ డివిజన్లో ప్రశాంతంగా నామినేషన్లు.

:-సహకరించిన అందరికి కృతజ్ఞతలు.

:-డిఎస్పీ శివప్రసాద్...



పెనుకొండ అక్టోబర్ 23 సీమవార్త. పెనుకొండ సబ్ డివిజన్లో నామినేషన్లు సజావుగా జరిగినట్లు డిఎస్పీ శివప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డివిజన్లోని పెనుకొండ, మడకశిర నియోజక వర్గాల్లోని 10 మండలాల్లో నామినేషన్లు ప్రశాంతంగా వేయడం జరిగిందన్నారు. 5 గంటల వరకు నామినేషన్లు వేయడానికి వీలుందన్నారు. ధైర్యంగా నామినేషన్లు వేసుకోవచ్చని తెలిపారు. రెండు రోజుల క్రితం జరిగిన కొన్ని ఘటనలపై కేసులు నమోదు చేసామన్నారు. నామినేషన్ ప్రశాంతంగా జరగడానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి డియస్పి అభినందనలు తెలిపారు.

డి.హిరేహాల్ జెడ్పీటీసీ అభ్యర్థిగా బోయ వన్నురస్వామి రెండో సెట్ నామినేషన్

డి.హిరేహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): డి.హిరేహాల్ మండల జెడ్పీటీసీ స్థానానికి టీడీపీ, బీజేపీ, జనసేన ఉమ్మడి కూటమి అభ్యర్థిగా సిద్ధాపురం గ్రామానికి చెందిన బోయ వన్నురస్వామి శుక్రవారం రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అనంతపురం పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో ఉమ్మడి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బోయ వన్నురస్వామి నామినేషన్ ప్రక్రియలో భాగంగా రెండో సెట్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ల తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, గొల్ల సురేష్, కల్యం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

భార్య ఫోన్ మాట్లాడుతోందని అనుమానం.. కత్తితో పొడిచిన భర్త

ఊరచింతల గ్రామంలో ఘటన.. బాధితురాలి పరిస్థితి నిలకడగా ఉందన్న వైద్యులు



తాడిపత్రి అక్టోబర్ 23 సీమ వార్త: తాడిపత్రి మండల పరిధిలోని ఊరచింతల గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రామ్మూర్తి అనే వ్యక్తి తన భార్య వనమాల లక్ష్మి ఎవరితోనో ఫోన్ లో మాట్లాడుతోందనే అనుమానంతో ఆమెపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో భార్య వీపు వెనుక భాగంలో, పిరుదుల వద్ద కత్తితో పొడిచినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన లక్ష్మిని బంధువులు వెంటనే తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాధితురాలికి ప్రాణాపాయం లేదని, చికిత్స పొందుతున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కుటుంబ కలహాలే ఈ దాడికి కారణమని ప్రాథమికంగా తెలుస్తోంది.

జడ్పీటీసి నామినేషన్ల పర్వం పూర్తి..

పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు



మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మడకశిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల జడ్పీటీసీ సభ్యులు నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు జిల్లా టిడిపి అధ్యక్షులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు జడ్పీటీసీ అభ్యర్థులను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల జడ్పీటీసీ స్థానాల్లోనూ అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ఆ గొప్ప మెజారిటీని పార్టీ శ్రేణులకు, నాయకత్వానికి కానుకగా అందించాలని పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర జడ్పీటీసి అభ్యర్థి గుండుమల చంద్రప్ప రోళ్ళా జెడ్పిటిసి అభ్యర్థి శ్రావణి, ఆకలి జడ్పిటిసి అభ్యర్థి ప్రమీలమ్మ గుడిబండ జడ్పిటిసి అభ్యర్థి లక్ష్మీదేవి అమ్మ, అమలాపురం జడ్పిటిసి అభ్యర్థి శివ రుద్రప్ప సీనియర్ టిడిపి నాయకులు వక్కలిర కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ బీసీ సాధికారిక రాష్ట్ర కన్వీనర్ వి ఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షులు దాసి రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పావగడలో ప్రశాంతంగా పోలింగ్ - 73.10% నమోదు.



పావగడ: అక్టోబర్. 23 సీమ వార్త. పావగడ:: ఆగ్నేయ పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల పోలింగ్ శుక్రవారం తాలూకాలో ప్రశాంతంగా జరిగింది. తాలూకాలో 73.10 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. పావగడ పట్టణంలో రెండు వై.ఎన్.హోసకోటలో రెండు నాగలమడిక మంగళవాడలో ఒక్కొక్కటి చొప్పున పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పావగడ పట్టణంలోని రెండు కేంద్రాల్లో మొత్తం 1811 మంది ఓటర్లు ఉండగా 1320 మంది ఓటు వేశారు. వై.ఎన్.హోసకోటెలో 1370 మందికి గాను 1007, నాగలమడికలో 698 మందికి గాను 506, మంగళవాడలో 854 మందికి గాను 627 మంది ఓటు వేశారు. తాలూకాలో మొత్తం 4733 మంది ఓటర్లు ఉండగా 3460 మంది ఓటు వేశారు. 1273 మంది పట్టభద్రులు ఓటింగ్ కు దూరంగా ఉన్నారు.

నామినేషన్ల ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్.



ధర్మవరం రూరల్ అక్టోబర్ 23 సీమ వార్త : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న మూడవరోజు నామినేషన్ ప్రక్రియను ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ వేస్తున్నటువంటి కార్యక్రమం, అక్కడ విధులు నిర్వర్తిస్తున్న వారి ద్వారా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి లోటు పాటు ఉండరాదని అధికారులను ఆదేశించారు. ఎంపీటీసీ నామినేషన్లు సజావుగా జరగడం పట్ల వారు అధికారులను ప్రశంసించారు. నిష్పక్షపాతంగా, నామినేషన్ పత్రాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ ఆఫీసర్ లక్ష్మానాయక్, సహాయ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశు, నబి, తదితర సిబ్బంది పాల్గొన్నారు

వైకాపా జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ వేసిన కాంతరాజు



అమరాపురం అక్టోబర్ 23 సీమవార్త శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో అమరాపురం మండలం వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు శుక్రవారం తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఉపాధ్యాయ విభాగ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి పాల్గొన్నారు. ముఖ్యంగా అమరాపురం మండలానికి చెందిన ఇరువురు వైకాపా ముఖ్య నాయకులు రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, రాష్ట్ర వైకాపా సంయుక్త కార్యదర్శి వాగేష్ తమ నాయకత్వంలో వైకాపా ఎంపీటీసీ అభ్యర్థులతో పాటు జడ్పిటిసి స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలనే సంకల్పంతో కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఇరువురు నాయకులు కలిసి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో కలియతిరిగి వైకాపా అభ్యర్థుల విజయం కోసం కష్టపడతామని అమరాపురం మండలంలో జడ్పిటిసి తో పాటు ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కానుక ఇస్తామని వారు సందర్భంగా తెలియజేశారు.

ప్రచార పర్వంలో ముందుకు దూసుకుని వెళుతున్న కూటమి అభ్యర్థి శారద రాధాకృష్ణ



మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త స్థానిక ఎన్నికల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండటంతో కూటమి అభ్యర్థులు విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం పట్టణ సమీపంలోని మల్లినాయకనపల్లి, చౌటి పల్లి లో మాజీ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్స్ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కార్యకర్తల తో జోరుగా సాగిన కూటమి పార్టీ నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ అభ్యర్థి శారద రాధాకృష్ణ, కౌన్సిలర్లు టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల గడువు 60 నామినేషన్ల వేసిన వివిధ పార్టీ అభ్యర్థులు



అమరాపురం అక్టోబర్ 23 సీమవార్త మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు నామినేషన్లు 16 ఎంపీటీసీ స్థానాలకు శుక్రవారం60 నామినేషన్లను వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలా చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా, ఉప రిటర్నింగ్ అధికారి రామారావు తెలిపారు. ఇందులో సిపిఎం -2, కాంగ్రెస్-1, జనసేన-2, తెలుగుదేశం-27, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ-27, ఇండిపెండెంట్-1 వంతున 60 నామినేషన్లను వివిధ పార్టీల అభ్యర్థులు దాఖలా చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గురువారం తెలుగుదేశం తరపున 15 ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 19, జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున 10, ఇండిపెండెంట్ కు చెందిన ఒకటి నామినేషన్లను దాఖల వేశారు. రెండు రోజులపాటు జరిగిన 16 ఎంపీటీసీ స్థానాలకు జరిగిన నామినేషన్లలో చివరి రోజు శుక్రవారం మొత్తం 105 నామినేషన్లను అభ్యర్థులు దాఖలా చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి సయ్యద్ హఫీజుల్లా, ఉప ఎన్నికల అధికారి ఎంపీడీవో రామారావు,తహసిల్దార్ హనుమంతు, ఈ ఓ ఆర్ డి ఎస్ ఎల్ ఎన్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై వలిభాష గట్టి బందోబస్తు తమ సిబ్బందితో నిర్వహించారు.

వైకాపా చైర్మన్ అభ్యర్థి విస్తృతంగా ప్రచారం



మడకశిర అక్టోబర్ 23 సీమ వార్త పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన చైర్మన్ అభ్యర్థి ఓంకుమార్ వారితో పాటూ సమన్వయ కర్త ఈరలక్కప్ప ఎస్ ఇ సి సభ్యులు ఉరవకొండ ఇన్‌చార్జ్ పెద్దలు వైసీ గోవర్ధన్ రెడ్డి శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మడకశిర పట్టణంలోని 12, 13, 14, 16 మరియు 9వ వార్డుల్లో కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి చైర్మన్ అభ్యర్థి ఓంకుమార్ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ, పట్టణ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి అభిప్రాయాలను గౌరవిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా ఈ ప్రచార కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అభ్యర్తులు వెంకటేష్ , అనురాధ , నళిని , సనావుల్లా , అంజలి , శ్యామల రెడ్డి, అన్వేష్, మణికంఠ పార్టీ నాయకులు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాదలూరు ఎంపీటీసీ బరిలో మాజీ ఎంపీపీ
శైలజ మోహన్ రెడ్డి - టీడీపీ తరపున నామినేషన్ దాఖలు





...ఐదేళ్ల ఎంపీపీ అనుభవంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

డి.హిరేహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): డి.హిరేహాల్ మండల కేంద్రంలో ఎంపీటీసీ ఎన్నికల సందడి మొదలైంది. మండలంలోని కీలకమైన కాదలూరు ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ శైలజ మోహన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మద్దతుదారుల సమక్షంలో ఆమె నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి ఎస్ రామచంద్రుడు ఎంపీడీఓ దాసనాయక్ కు అందజేశారు.

ఐదేళ్ల అనుభవంతో మళ్లీ బరిలో...

అనంతరం శైలజ మోహన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గతంలో తాను ఐదేళ్ల పాటు డి.హిరేహాల్ మండల ఎంపీపీగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. ఆ సమయంలో మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి ఇబ్బందులు, రోడ్ల సమస్యలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తన హయాంలో ప్రాధాన్యత ఇచ్చానని గుర్తు చేశారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, నిజాయితీగా సేవలందించానని, అందుకే ప్రజలు తనపై నమ్మకంతో మళ్లీ అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నారని అన్నారు. తనకు కాదలూరు ఎంపీటీసీగా ప్రజలు అవకాశం కల్పిస్తే, గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇంకా ఉన్న పెండింగ్ సమస్యలను గుర్తించి, వాటిని సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపుతానన్నారు. గతంలో పొందిన పరిపాలనా అనుభవాన్ని, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని ఉపయోగించి కాదలూరు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని శైలజ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మోహన్ రెడ్డి, మొండి మల్లికార్జున ,కల్యం తిప్పేస్వామి,జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

డి.హిరేహాల్ మండలం కాదలూరు ఎంపీటీసీ కి వైఎస్సార్సీపీ అభ్యర్థిగా ఊరుముందర లోకేష్ నామినేషన్ దాఖలు



డి.హిరేహాల్: డి.హిరేహాల్ మండలం కదలూరు ఎంపీటీసీ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఊరుముందర లోకేష్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రామచంద్రుడు ఎంపీడీఓ దాసనాయక్ కి తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేస్తూ, కదలూరు ఎంపీటీసీ పరిధిలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదం తనకు ఉందని, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు తొండ వెంకటేష్, రవీంద్రనాథ్ రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాదలూరు గ్రామ వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఘనంగా జరిగిన వి వేస్ట్ ర్యాలీ



ధర్మవరం రూరల్ అక్టోబర్ 23 సీమ వార్త : పట్టణములోని సంజయ్ నగర్ లో గల బిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ వేస్ట్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి మాట్లాడుతూ వ్యాప్తంగా పడి ఉన్న ఈ వేస్ట్ వస్తువులను భూమికి హానికరంగా ఉండడం మంచిది కాదని, వాటిని ఒకచోట చేర్చి భూమికి హాని రహితంగా చేయడం ముఖ్య లక్ష్యము అని చేయడంలోనే భాగంగానే ఈ ర్యాలీని నిర్వహించామని తెలిపారు. అనంతరం విద్యార్థినీల చేత నినాదాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, సుకన్య, వరాలమ్మ ,కుమ్ముద్వితి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి చెందిన14 ఎంపీటీసీ అభ్యర్థుల నామినేషన్లు

సోమందేపల్లి అక్టోబర్ 23 సీమ వార్త సాయంకాలం మండల వైసీపీకి చెందిన 14 ఎంపీటీసీ అభ్యర్థులు శుక్రవారం హాజరై నామినేషన్లు దాఖలు వేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో 14 మంది ఎంపీటీసీలు నామినేషన్ పత్రాలను అందజేశారు.4 వార్డు ఎంపీటీసీ కు గంగరత్న గంగమ్మ జయ లక్ష్మమ్మ, పందిపర్తి ఎంపీటీసీకి బోయ సజ్జక్క, పట్టణ వైసిపి అధ్యక్షులు గోవిందమ్మ గారి శ్రీనివాసులు భార్య నాగరత్నమ్మ, 1వ వార్డు ఎంపీటీసీకి డిసి రోజా, గుడిపల్లి గ్రామపంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా అశ్వర్థమ్మ లు నామినేషన్లు దాఖలు చేశారు.

శ్రీరాములపేటలో సైకిల్ హవా

9వ వార్డులో దూసుకుపోతున్న కొట్టే విజయ్ కుమార్..

వాడవాడలా విజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం



తాడిపత్రి అక్టోబర్ 23 సీమ వార్త: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డులో టీడీపీ ప్రచారం జోరుగా సాగుతోంది. శ్రీరాములపేట టీడీపీ అభ్యర్థి కొట్టే విజయ్ కుమార్ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థితో పాటు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. జేసీ కుటుంబం తాడిపత్రికి చేసిన అభివృద్ధిని, చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. రాబోయే రోజుల్లో వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కొట్టే విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీరాములపేట వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, గెలిచిన వెంటనే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలంతా సైకిల్ గుర్తుకే ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కొట్టే జనార్దన్, బబ్లు, శైలేంద్ర రెడ్డి, , రామాంజినేయులు, రాజేష్, రమణయ్య,అంకల్, సాంబ,కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

గోరంట్ల జడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బోయ సునీత నామినేషన్

కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ.. జడ్పీ కార్యాలయంలో పత్రాల సమర్పణ

పాలసముద్రం నుంచి బీసీ మహిళకు అవకాశం..గెలుపు ఖాయమన్న ధీమా

భర్త నరసింహప్ప అండదండలతో బరిలోకి సునీత



పుట్టపర్తి, అక్టోబర్ 23 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం జడ్పిటిసి స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బోయ సునీత శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువు జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి, జడ్పీ చైర్మన్ ల నామినేషన్ కేంద్రంలో ఆమె పత్రాలను సమర్పించారు. పాలసముద్రం గ్రామానికి చెందిన బోయ సునీత (43) బీసీ-ఏ బోయ సామాజిక వర్గానికి చెందినవారు. తనకు టికెట్ కేటాయించి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గోరంట్ల మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. అభ్యర్థి భర్త నరసింహప్ప మాట్లాడుతూ గోరంట్ల మండలంలో పెండింగ్ లో ఉన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో బోయ సునీత గెలుపు ఖాయమని, గెలిచిన తర్వాత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు.

వైసిపి జెడ్పిటిసి అభ్యర్థిగా ఈదులబలాపురం రామక్క

సోమందేపల్లి అక్టోబర్ 23 సీమ వార్త సాయంకాలం సోమందేపల్లి వైసిపి తరపున జెడ్పిటిసి ఈదులబళాపురం మాజీ సర్పంచ్ రామక్క శుక్రవారం నామినేషన్ దాఖలు వేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యం- ప్రజల ఆశయమే మార్గం,ఒక అడుగు ప్రజల కోసం- ప్రతి అడుగు ప్రజాసేవ కోసం పదవి కోసం కాదన్నారు. ప్రజలతో మమేకమయ్యే ప్రస్థానం కోసం ప్రజల ఆశీస్సులతో ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో అడుగుని తెలిపారు. నమ్మకం ప్రజలది... బాధ్యత ప్రజాసేవది ప్రజాస్వామ్య బాటలో నూతన ప్రస్థానం ప్రజల మధ్యే మా ప్రయాణం పేర్కొన్నారు.

నల్లమాడ జడ్పిటిసి స్థానానికి టీడీపీ అభ్యర్థిగా సరోజ భాయి నామినేషన్

కూటమి శ్రేణులతో భారీ ర్యాలీ.. జడ్పీ కార్యాలయంలో పత్రాల సమర్పణ

సున్నపుగుట్ట తండా నుంచి ఎస్టీ మహిళకు అవకాశం.. గెలుపు ఖాయమన్న ధీమా

భర్త సోమ్లా నాయక్ అండదండలతో బరిలోకి సరోజ భాయి



పుట్టపర్తి, అక్టోబర్ 23 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లా నల్లమాడ మండలం జడ్పిటిసి స్థానానికి టీడీపీ అభ్యర్థిగా సభావాత్ సరోజ భాయి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కొత్తచెరువు జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జడ్పిటిసి, జడ్పీ చైర్మన్ ల నామినేషన్ కేంద్రంలో ఆమె పత్రాలను సమర్పించారు. అదేవిధంగా బి.అనురాధ భాయి కూడా సరోజ బాయిని బలపరుస్తూ నల్లమాడ జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. సున్నపుగుట్ట తండా, కదిరి రూరల్ మండలానికి చెందిన సభావాత్ సరోజ భాయి (60) ఎస్టీ సుగాలి సామాజిక వర్గానికి చెందినవారు. తనకు టికెట్ కేటాయించి అవకాశం కల్పించిన టీడీపీ అధిష్ఠానానికి, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. నల్లమాడ మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మండలంలోని ప్రతి గ్రామానికి, తండాకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని ఆమె హామీ ఇచ్చారు. అభ్యర్థి భర్త సోమ్లా నాయక్ మాట్లాడుతూ నల్లమాడ మండలంలో పెండింగ్ లో ఉన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో సభావాత్ సరోజ భాయి గెలుపు ఖాయమని, గెలిచిన తర్వాత ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిస్వార్థంగా సేవ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, కూటమి నాయకులు మైలే శంకర, బాలాజీ నాయక్, తదితర కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు.

ధర్మవరం ఆర్టీసీ ఉద్యోగులు నిరసన.. ఏపీ పి టి డి



ధర్మవరం అక్టోబర్ 23 సీమ వార్త : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ డిపో గేటు వద్ద నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్లు నాగార్జున రెడ్డి, ముత్యాలప్ప, రీజినల్ నాయకులు బుల్లె ఆదినారాయణ మాట్లాడుతూ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండవ దశలో ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యుత్ బస్సులకు తాము వ్యతిరేకం కాదని వాటిని ప్రభుత్వ సహాయంతోనే ఆర్టీసీఏ కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బంది ద్వారానే నడపాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పదవి విరమణ చేయు వారి స్థానంలో కొత్తగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని వారు తెలిపారు. అదేవిధంగా విద్యుత్ బస్సులను మొదటి డ్యూటీ నుండి 1450 బస్సులను ఆర్టీసీ ద్వారానే నడపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ముస్తఫా, మధుసూదన్, వైవిఎన్ రెడ్డి, బాబు, శంకరయ్య తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

నాగలాపురంలో టీడీపీ అభ్యర్థులుగా కురుబ హనుమక్క, బోయ లక్ష్మి నామినేషన్లు



డి.హీరేహాల్, అక్టోబర్ 23 (సీమవార్త): డి.హీరేహాల్ మండల పరిధిలోని నాగలాపురం గ్రామంలో స్థానిక ఎన్నికల నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులుగా కురుబ హనుమక్క, బోయ లక్ష్మి నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ తరఫున ఎన్నికల బరిలో నిలిచేందుకు వారు నామినేషన్ పత్రాలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో గోవిందు, తిమ్మయ్య, సంగప్ప, నరసింహులు, మల్లికార్జున గౌడ, నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, స్టోర్ డీలర్ శీనా తదితరులు పాల్గొని అభ్యర్థులకు మద్దతు తెలిపారు.

నల్లూరు టీ డీ పీ యంపీ టీ సీ అభ్యర్థి గా నామినేషన్ వేసిన యన్. వాణీ ఎర్రిస్వామీ..



రొద్దం అక్టోబర్ 23 సీమవార్త. రొద్దం మండలం నల్లూరు టీ డీ పీ యంపీ టీ సీ అభ్యర్థి గా చిన్నమంతూరు యన్. వాణీ ఎర్రిస్వామీ శుక్రవారం నామినేషన్ దాకలు చేసారు. చిన్నమంతూరు, దందేపల్లి, నల్లూరు, కల్లుకుంట గ్రామాల నుంచి భారీ ఎత్తున పార్టీ శ్రేణులతో కలసి మండల కేంద్రముకు తరిలి వెళ్లారు. అనంతరం యన్ వాణీ ఎర్రిస్వామీ యొక్క నామినేషన్ పత్రాలను మండల పరిషత్ కార్యాలయం లో రిటర్నింగ్ అధికారికి అందచేశారు. అనంతరం యన్. వాణీ ఎర్రిస్వామీ మాట్లాడుతూ భారీ మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు అపారమన్నారు.రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు తమ పై నమ్మకం తో టిక్కెట్ ఇవ్వడం చాలా సంతోషకరమని వారి నమ్మకాన్ని వమ్ము చేయమన్నారు.చిన్నమంతూరు, దందేపల్లి, నల్లూరు, కల్లుకుంట స్థానిక నాయకులు, కార్యకర్తలు,ప్రజలు యొక్క ఆశీస్సులు ఉన్నంత వరకు మన గెలుపు కాయమని ధీమా వ్యక్తం చేశారు., పార్టీ శ్రేణులు యొక్క అందదండలు తో భారీ మెజార్టీ తో గెలుస్తామని కుడా ఆమె ధీమా వ్యక్తం చేశారు.

స్పీడు తగ్గిన "పంకా".....జోరందుకున్న "సైకిల్ "

.....స్థానిక ఎన్నికల్లో చేతులెత్తేసిన వైసిపి

.....కూటమి ప్రభుత్వానికే పట్టాభిషేకం

.....స్వచ్ఛందంగా నామినేషన్ పత్రాలు అందజేత.



టి సుండుపల్లె అక్టోబర్ 23సీమ వార్త సుండుపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. మూడు రోజులపాటు సాగిన నామినేషన్ల ప్రక్రియలో కూటమి తరపున 46 నామినేషన్లు దాఖలుకాగా, స్వతంత్ర అభ్యర్థులుగా 11 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం. వైసీపీ తరపున అధికారికంగా నామినేషన్లు దాఖలైనట్లు సమాచారం లేదని రాజకీయ వర్గాలు పేర్కొన్నాయి. నామినేషన్ల దాఖలుకు మొదటి రెండు రోజులు ముందుకు రాని వైసీపీ నాయకుల్లో కొందరు చివరి రోజైన శుక్రవారం ఎంపీడీవో కార్యాలయానికి వచ్చారు. ఈ క్రమంలో వైసీపీకి చెందిన ఒక వర్గం నాయకులు తమ నామినేషన్ పత్రాలను టీడీపీ సీనియర్ నాయకులకు అందజేసి, పోటీ నుంచి విరమించుకుంటున్నట్లు తెలిపినట్లు సమాచారం. మరో వర్గానికి చెందిన నాయకులు వైసీపీ కార్యాలయంలోనే ఉండిపోయినట్లు తెలిసింది.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో తమకు నామినేషన్లు వేసే విషయంలో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. ప్రస్తుతం మండల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని అందరూ సహకరించాలని వైసీపీ నాయకులను కోరినట్లు తెలిపారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుండుపల్లి మండలంలో స్థానిక ఎన్నికల రాజకీయాలు చర్చనీయాంశంగా మారాయి. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై అమర్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు మూడు రోజులపాటు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల పర్యవేక్షణలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షుడు చప్పిడి రమేష్ నాయుడు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాం నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి శివారెడ్డి, శివకుమార్ నాయుడు, మంగిరి సురేష్ కుమార్, సింగిల్ విండో అధ్యక్షుడు బెల్లాల రమణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములపేటలో సైకిల్ హవా

9వ వార్డులో దూసుకుపోతున్న కొట్టే విజయ్ కుమార్..

వాడవాడలా విజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం



తాడిపత్రి అక్టోబర్ 23 సీమ వార్త: ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి , మాజీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డులో టీడీపీ ప్రచారం జోరుగా సాగుతోంది. శ్రీరాములపేట టీడీపీ అభ్యర్థి కొట్టే విజయ్ కుమార్ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ, సైకిల్ గుర్తుకు ఓటు వేసి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థితో పాటు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. జేసీ కుటుంబం తాడిపత్రికి చేసిన అభివృద్ధిని, చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ.. రాబోయే రోజుల్లో వార్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కొట్టే విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీరాములపేట వార్డులో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు సమస్యలు తన దృష్టికి వచ్చాయని, గెలిచిన వెంటనే ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సహకారంతో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజలంతా సైకిల్ గుర్తుకే ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, ఎదబిశెట్టి రామాంజనేయులు, వారాది భాస్కర్,స్టోర్ ప్రసాద్ నరసయ్య,కొట్టే జనార్దన్,పాతకోట బబ్లు,శైలేంద్ర రెడ్డి,మంగపట్నం శ్రీనివాసులు రామాంజినేయులు, రాజేష్, రమణయ్య,అంకల్, సాంబ,కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ రద్దు చేయాలంటూ 'ఎద్దెలు కర్ణాటక' సంఘం కార్యకర్తల నిరసన



బళ్లారి, అక్టోబర్ 23 సీమవార్త: అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించే చర్యకు దిగిన ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 'ఎద్దెలు కర్ణాటక' సంఘం కార్యకర్తలు, నాయకులు నగరంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. 'ఎస్ ఐ ఆర్' రూపకర్తలైన మోదీ, అమిత్ షాలు, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎన్నికల కమిషనర్‌ను కాపాడుతున్నారని వారు ఆరోపించారు. రాయల్ సర్కిల్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ, డిసి కార్యాలయం ముందున్న మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకుంది. ప్రధాన మంత్రి, హోం మంత్రి , ఎన్నికల కమిషనర్ కలిసి ఓట్లను దొంగిలించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారని నిరసనకారులు పేర్కొన్నారు. ఇటువంటి చర్యలను దేశంలోని ఓటర్లు ఏ పరిస్థితుల్లోనూ సహించబోరని వారు స్పష్టం చేశారు. రైతులు, కార్మికులు, దళితులు, విద్యార్థులు, యువత, మహిళలు, ఆదివాసీలు, మైనారిటీలు మరియు వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వివిధ సంస్థలు ఏకమై, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు 'పీపుల్ ఎగైనెస్ట్ ఎస్ ఐ ఆర్ అనే జాతీయ స్థాయి వేదికను ఏర్పాటు చేశాయని 'ఎద్దెలు కర్ణాటక' సభ్యులు తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో 'ఎద్దెలు కర్ణాటక' సభ్యులు సిద్ధన్న పన్నరాజ్, ఈ. మనయ్య, ఎన్.డి. వెంకమ్మ, సంగనకల్లు విజయ్ కుమార్, హుసేనప్ప, హ్యూమన్ ఖాన్ మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో 32 జడ్పిటిసి స్థానాలకు 316 నామినేషన్లు దాఖలు

కొత్తచెరువులోని జడ్పీ కార్యాలయంలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేసిన అధికార, ప్రతిపక్ష పార్టీలు

ఎక్కడా అవాంఛనీయ ఘటనలు లేకుండా బందోబస్తు నిర్వహించిన పోలీసులు

నల్లచెరువు జడ్పిటిసి బరిలో టీడీపీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ నామినేషన్



పుట్టపర్తి, అక్టోబర్ 23 (సీమవార్త బ్యూరో) : శ్రీ సత్యసాయి జిల్లాలో జడ్పిటిసి నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా పరిధిలోని 32 స్థానాలకు మొత్తం 316 నామినేషన్లు దాఖలైనట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వెంకటసుబ్బయ్య తెలిపారు. మూడు రోజులపాటు కొత్తచెరువులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణంలో నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. మూడో రోజున ఒక్కరోజే 180 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో తెలుగుదేశం పార్టీ నుంచి 64, ప్రతిపక్ష వైకాపా నుంచి 61, జనసేన నుంచి 21, బీజేపీ నుంచి 5, ఇతరులు 29 నామినేషన్లు వేశారు. అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా పత్రాలు దాఖలు చేయడంతో జడ్పీ కార్యాలయ పరిసరాలు రాజకీయ కోలాహలంతో కళకళలాడాయి. చివరి రోజు నామినేషన్ వేసిన ప్రముఖుల్లో కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం జడ్పిటిసి స్థానానికి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పరిటాల శ్రీరామ్ ఉన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సామకోటి ఆదినారాయణ తదితరులు హాజరయ్యారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పుట్టపర్తి డీఎస్పీ మాణిక్యం రావు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించారు. భారీగా తరలివచ్చిన అభ్యర్థులు, కార్యకర్తల రద్దీని సమర్థవంతంగా నియంత్రిస్తూ, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా చూసుకున్నారు. అభ్యర్థులు పోలీసులు, అధికారులు వ్యవహరించిన తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

నల్లమాడ టిడిపి జెడ్పిటిసి అభ్యర్థిగా సభావత్ సరోజి బాయి నామినేషన్ దాఖలు



నల్లమాడ:అక్టోబర్ 23 (సీమ వార్త): నల్లమాడ మండల తెలుగుదేశం పార్టీ జడ్పిటిసి అభ్యర్థిగా సభావత్ సరోజి బాయి భర్త సోమ్లా నాయక్ తోపాటు టిడిపి మండల కన్వీనర్ మైలే శంకర్,టిడిపి నాయకులతో కలిసి శుక్రవారం కొత్తచెరువులోని జడ్పీ కార్యాలయంలో తన నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి సమర్పించారు.ఈ సందర్భంగా జడ్పిటిసి అభ్యర్థి సభావత్ సరోజి భాయి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆశీస్సులతో తాను నల్లమాడ మండల టిడిపి జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

పురం మౌలిక వసతుల కల్పనకే మొదటి ప్రాధాన్యత.



హిందూపురం: అక్టోబర్ 23 సీమ వార్త. మున్సిపల్ ఎన్నికల ప్రతి వార్డులో కనీస వసతులు, సదుపాయాల కల్పన, ప్రజారోగ్యం మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని వైఎస్ఆర్సిపి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డి, షాజియా అన్నారు. పట్టణంలోని 36వ వార్డులో శుక్రవారం ముమ్మర ప్రచారం చేపట్టారు. జామియా మసీదు మాజీ ముతవల్లి ఖలీం, వైస్ చైర్మన్ జబిఉల్లా, వైయస్సార్సీపీ నాయకులు సాదిక్ కార్యకర్తలతో కలిసి వార్డులో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా =ఖ ఖలీల్ , తదితర మైనార్టీ నాయకుల ఇళ్లకు వెళ్లి కలిసి మాట్లాడారు వైఎస్ఆర్సిపి గెలుపుకు తమ వంతు కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు గుడ్డుంపల్లి వేణు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని సాబ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

పురం వీధుల్లో... ప్రచారంలో జనసైన్యం పరుగులు.

.....టిడిపి జనసేన కౌన్సిలర్ అభ్యర్థుల ముమ్మర ఎన్నికల ప్రచారం.



హిందూపురం: అక్టోబర్ 23 సీమ వార్త. హిందూపురం మున్సిపల్ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తల తో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.32 వార్డులో టిడిపి కౌన్సిలర్ అభ్యర్థి గీత, ,33 వార్డులో అరుణ జ్యోతి, 40 వార్డులో మరియమ్మ,44 వార్డులో శేఖర్ గౌడ్, ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ డిఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు. సంక్షేమంతో పాటు ప్రత్యేకంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం మున్సిపల్ అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మున్సిపల్ ఎన్నికలలో సైకిల్, గ్లాస్ గుర్తు లకు గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఇంటింటికి వెళ్లి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పి ఎస్ మంజునాథ్ తోపాటు వార్డు కౌన్సిలర్లు అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో అభ్యర్థుల తో పాటు నాయకులు కార్యకర్తలు మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి. ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజనేయులు.టిడిపి నాయకులు గోపి రమ్య.కిరణ్. వెంకటేష్.సతీష్. గోవర్ధన్. సీనా.తిమ్మ. మహిళా సంఘం నాయకురాలు విజయలక్ష్మి. రేణుక. గౌతమి.ఎస్సీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ అంజనేయులు.టిడిపి నాయకులు గోపి. శ్రీనివాసులు. ఉదయ్.సిద్ధ, టిడిపి నాయకులు జోహర్. జబీఉల్లా. బాబ్జాన్ ముబారక్ ఆసిఫ్ బాబా సుభాని , జనసేన , టిడిపి నాయకులు సుమో శేన. చక్రవర్తి. వెంకటేష్ సుధాకర్. నల్లప్ప నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లి వాసి కువైట్‌లో మృతి

టి సుండుపల్లిఅక్టోబర్ 23సీమ వార్త మండల పరిధిలోని వాయల్పాటివాండ్లపల్లెకు చెందిన చెరసాల చెన్నకృష్ణ (57) కువైట్‌లో జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు.జీవనోపాధి కోసం కొన్నేళ్ల క్రితం భార్యతో కలిసి చెన్నకృష్ణ కువైట్‌కు వెళ్లారు. ఏడాది క్రితం ఆయన భార్య స్వగ్రామానికి తిరిగి వచ్చారు. చెన్నకృష్ణకు భార్య, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారిలో ఇద్దరి కుమార్తెలకు వివాహాలు జరిగాయి. ఆయన మృతి వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

ఈవీఎంలను గోదాముల వద్ద పటిష్టమైన భద్రత, నిరంతర పర్యవేక్షణ -జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్





ధర్మవరం రూరల్ అక్టోబర్ 23 సీమ వార్త : పట్టణంలోని మార్కెట్ యార్డ్ గోదాము వద్ద నిరంతరమైన పటిష్టమైన నిఘాను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల్లో భాగంగా, శుక్రవారం ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం గోదాము వద్ద అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, రక్షణ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గోదాము భద్రత, నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన పలు వివరాలపై, వారి అడిగిన సందేహాలకు కలెక్టర్ స్పష్టమైన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రామ భూపాల్ రెడ్డి,ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య,ధర్మవరం తహశీల్దార్ దేవరాజు,రెవెన్యూ సిబ్బంది, వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

పులివెందులలో టీడీపీ వర్సెస్ వైసీపీ పోటాపోటీ! హోరా హోరీ ప్రచారం..



పులివెందుల అక్టోబర్ 23 (సీమ వార్త) పులివెందుల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా పులివెందుల పట్టణంలోని ఎస్బీఐ కాలనీలో కూటమి పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటాపోటీగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కూటమి మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి తూగుట్ల గీతా కుమారి తరఫున ఆమె భర్త తూగుట్ల మధుసూదన్ రెడ్డి ప్రచారంలో పాల్గొని ఓటర్లను కలిశారు. కాలనీలోని ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలతో మమేకమవుతూ, తమ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గీతా కుమారిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.మరోవైపు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి వైఎస్ ప్రమీలమ్మ తరఫున ఆమె భర్త వైఎస్ మనోహర్ రెడ్డి కూడా ప్రచారంలో పాల్గొన్నారు. ఎస్బీఐ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ, తమ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలవాలని కోరారు. వైసీపీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తూ ప్రచారాన్ని కొనసాగించారు.ఒకే కాలనీలో రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల తరఫున ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొనడంతో ఎస్బీఐ కాలనీలో ఎన్నికల సందడి నెలకొంది. ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ఇరు పార్టీల నాయకులు ప్రయత్నిస్తున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కూటమి, వైసీపీ తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నాయి. దీంతో పులివెందుల మున్సిపల్ ఎన్నికల పోరు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. ఎస్బీఐ కాలనీలో సాగిన ఈ పోటాపోటీ ప్రచారం ఎన్నికల వేళ పట్టణ రాజకీయాల్లో మరింత ఉత్కంఠను పెంచుతోంది. మరి ఎస్బీఐ కాలనీ ఓటర్లు ఎవరికి మద్దతుగా నిలుస్తారు? కూటమి అభ్యర్థి గీతా కుమారికి పట్టం కడతారా? వైసీపీ అభ్యర్థి ప్రమీలమ్మకు అండగా నిలుస్తారా? అనేది ఎన్నికల ఫలితాల్లో తేలనుంది.

బళ్లారిలో కన్నడ రాజ్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయం

నవంబర్ 1న భారీ ఊరేగింపు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు; విశిష్ట వ్యక్తులకు సత్కారం





బళ్లారి, అక్టోబర్ 23 ప్రభాతవార్త: రాష్ట్ర పండుగ అయిన 'కన్నడ రాజ్యోత్సవం'ను బళ్లారి జిల్లా కేంద్రంలో ఎంతో ఉత్సాహంతో, ఆనందంతో మరియు అర్థవంతంగా నిర్వహించనున్నట్లు జిల్లా డిప్యూటీ కమిషనర్ నాగేంద్ర ప్రసాద్ కె. ప్రకటించారు. నగరంలోని నూతన జిల్లా పరిపాలనా భవన సముదాయంలోని ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన 71వ కన్నడ రాజ్యోత్సవ ఏర్పాట్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్నడ రాజ్యోత్సవం కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగానే మిగిలిపోకుండా, అది నిజమైన "ప్రజల పండుగ" (జనోత్సవం)గా మారాలని ఆయన ఆకాంక్షించారు. కన్నడ భాషను పరిరక్షించేందుకు, పెంపొందించేందుకు, దైనందిన పరిపాలనలో మరియు ప్రజా జీవితంలో కన్నడ భాష వాడకాన్ని మరింత పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. నవంబర్ 1న నగరంలోని మున్సిపల్ కాలేజీ మైదానంలో రాజ్యోత్సవ వేడుకలు జరుగుతాయని, ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరిస్తామని ఆయన తెలిపారు. అనంతరం 'వందేమాతరం', రాష్ట్ర గీతం, జాతీయ గీతాల గానం ఉంటుంది. అలాగే, భువనేశ్వరీ దేవి చిత్రపటానికి పూజలు నిర్వహించి, రాజ్యోత్సవ సందేశాన్ని అందజేస్తారు. శకట ప్రదర్శనలతో కూడిన భారీ ఊరేగింపు రాజ్యోత్సవ వేడుకల్లో భాగంగా, రాష్ట్ర కళలు, సాహిత్యం మరియు సంస్కృతిని ప్రతిబింబించే శకటాలతో కూడిన భారీ ఊరేగింపును నగరంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహిస్తారు. విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, అటవీ శాఖ, రవాణా శాఖ, నగర మున్సిపల్ కార్పొరేషన్, జెస్కామ్ విద్యుత్ శాఖ వంటి వివిధ శాఖలు ఈ శకటాలను సిద్ధం చేయాలని డిసి నాగేంద్రప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ శకటాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని డిప్యూటీ కమిషనర్ నొక్కి చెప్పారు. కేవలం మొక్కుబడిగా కాకుండా, ఆకర్షణీయంగా మరియు సమాచారంతో కూడిన ప్రదర్శనలను రూపొందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సంబంధిత శాఖలకు సూచించారు. శకటాల నాణ్యతను పరిశీలించేందుకు జిల్లా పంచాయతీ ఉప కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఉత్తమ ప్రదర్శనలను గుర్తించి, ప్రోత్సహించడానికి పురస్కారాలు అందజేయబడతాయి. అంతేకాకుండా, అధికారులు ఊరేగింపు మధ్యలో వెళ్లిపోకుండా, చివరి వరకు అక్కడే ఉండాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

హిందూపురం మండలంలో90 నామినేషన్లు దాఖలు.

హిందూపురం: అక్టోబర్ 23 సీమ వార్త. ఎన్నికల నామినేషన్ల స్వీకరణలో భాగంగా మూడు రోజులలో మొత్తం 90 నామినేషన్లు దాఖలయ్యాయి. మొదటి రోజు 1,రెండవ రోజు28,మూడవ రోజు 61,మొత్తం మూడు రోజుల కు మొత్తం నామినేషన్లు 90 దాఖలయ్యాయి.21 వ తేదీ-ొ=బ్రూ -- 1,22 వ తేదీ జనసేన-- 3, టిడిపి -- 17,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ -- 8, అలాగే23 వ తేదీ మూడవ రోజు- జనసేన -- 3, టిడిపి -- 24-,వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 30, ఇండిపెండెంట్ -- 4 లతో కలిపి మూడు రోజులపాటు నాకు లేని నామినేషన్లు మొత్తం నామినేషన్లు 90 నమోదయ్యాయి. అధికారులు వెల్లడించారు.

గోరంట్ల మండల...జనసేన జడ్పిటిసి అభ్యర్థిగా కావేరి.



గోరంట్ల అక్టోబర్ 23 సీమ వార్త. గోరంట్ల మండలం జనసేన పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా వీర మహిళ కావేరి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా గోరంట్ల మండల జడ్పిటిసి అభ్యర్థి గా బోయ సామాజిక వర్గానికి చెందిన కావేరి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు చిలమత్తూరు వెంకటేష్, పాగు తోట వెంకటేష్, గోవిందప్ప తదితరుల సమక్షంలో తమ నామినేషన్ను దాతలు చేశారు. అనుహంగా గోరంట్ల మండల జడ్పిటిసి స్థానాన్ని కూటమిలో భాగంగా జనసేన పార్టీకి కేటాయించడంతో నామినేషన్ వేశారు.

బెయిల్ నిబంధనలు తప్పకుండా పాటించాలి.





...-అర్హత ఉంటే జామీను దారులను ఏర్పాటు చేస్తాం.

....-జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రాజశేఖర్.

హిందూపురం అక్టోబర్ 23 సీమ వార్త. న్యాయస్థానాలు బెయిల్ మంజూరు చేసిన తర్వాత విధించే నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, లేనిపక్షంలో చట్టరీత్య చర్యలు ఉంటాయని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిమాండ్ ఖైదీలతో ఏ ఏ నేరాల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటి నుండి కారాగారంలో ఉంటున్నారు, న్యాయవాదులు ఉన్నారా, బెయిల్ మంజూరు అయిందా, జామీనుదారులను ఏర్పాటు చేసుకున్నారా, భోజన సౌకర్యం ఎలా ఉంది, వైద్య సేవలు అందుతున్నాయా, ఉపకారకార సిబ్బంది వివక్ష ప్రదర్శిస్తున్నారా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, న్యాయస్థానాలు బెయిల్ మంజూరు చేసిన తర్వాత తప్పనిసరిగా నిబంధనలను పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తే చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. బెయిల్ మంజూరై కూడా జామీను దారులను ఏర్పాటు చేసుకోలేని రిమాండ్ ఖైదీలు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రూ.50 వేల వరకు జామీనుదారులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే అర్హత ఉండి అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం కూడా అందిస్తామని తెలిపారు. క్షణికావేశంలో తప్పులు చేసి కారాగారాలకు రావడం వల్ల కుటుంబాల గౌరవ, మర్యాదలు దెబ్బతింటాయన్నారు. ఉపకారాగారంలో వివక్ష ప్రదర్శిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కారాగారంలో ఏమైనా సమస్యలు ఉంటే పారా లీగల్ వాలంటీర్ల ద్వారా ఏర్పాటు చేసిన ఫిర్యాదుల బాక్సులో లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని డిఎల్ఎస్ఎ కార్యదర్శి సూచించారు. ఇందులో భాగంగా ఆయన ఆహార పదార్థాలు తయారు చేసేందుకు సరఫరా చేసిన బియ్యం, తదితర నిత్యావసరాల నాణ్యత ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వంటగది, శుద్ధ నీటి ప్లాంట్ పరిశీలించారు. రికార్డులను పరిశీలించి వివరాలను ఉపకారాగార అధికారి హనుమన్నతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అనంత గోపాలకృష్ణ, న్యాయవాదులు జగదీష్, ఆశ, యశస్విని, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల మండల జడ్పిటిసి....జనసేన అభ్యర్థిగా కుంచెపు హరీష నామినేషన్.



గోరంట్ల అక్టోబర్ 23 సీమ వార్త. గోరంట్ల మండల జడ్పిటిసి అభ్యర్థిగా మండలంలోని ధోని వారి పల్లి పంచాయతీ పరిధిలోని కమ్మల వాండ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు వడ్డే నరేష్ భార్య వీర మహిళ హరీష శుక్రవారం జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్, పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్ చిలమత్తూరు వెంకటేష్, పాగు తోట వెంకటేష్, గోవిందప్ప తదితరులు నామినేషన్ ప్రక్రియ కార్యక్రమం లో పాల్గొంచుకున్నారు.

రెడ్డి చెరువు పల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా... మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప నామినేషన్.



గోరంట్ల అక్టోబర్ 23 సీమ వార్త. గోరంట్ల మండలంలోని రెడ్డిచెరువు పల్లి ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ నిడిమామిడప్ప శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

అనంతలో ట్యాలెంట్ హంట్..!!

.....గ్రామీణ క్రికెట్ ప్రతిభకు ఆర్డీటీ ప్రోత్సాహం.

.....నేడు అనంత క్రీడా గ్రామంలో ప్రారంభమైన టాలెంట్ హంట్ రెండో దశ..

....మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి క్రీడాకారుల హాజరు

.....మచ్చా రామలింగారెడ్డిలి చైర్మన్ క్రికెట్ డెవలప్మెంట్ ఆర్డిటి

అనంతపురం: అక్టోబర్ 23 సీమ వార్త.





అనంతపురం జిల్లాలో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహించాలన్న లక్ష్యంతోగ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి, వారికి మెరుగైన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (=ణు) మంచో ఫెర్రర్ ప్రత్యేక చొరవ చూపి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని యువ క్రికెటర్లందరూ ఉపయోగించుకోవాలని మచ్చా రామలింగారెడ్డి చైర్మన్ ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ పిలుపునిచ్చారుఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టాలెంట్ హంట్ రెండో దశ నేడు ఆర్డిటి క్రీడా మైదానంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రెండో దశలో భాగంగా మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు 91 మంది పాల్గొన్నారు. క్రీడాకారుల బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ నైపుణ్యాలను ఎంపిక కమిటీ సభ్యులు, కోచ్‌లు పరిశీలించి మూడోదశ సెలక్షన్కు ఎంపిక చేస్తారని తెలిపారు ప్రతిభను గుర్తించి సరైన శిక్షణ అందించడం ద్వారా భవిష్యత్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులను తీర్చిదిద్దడమే టాలెంట్ హంట్ ప్రధాన ఉద్దేశమని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. రెండో దశలో ఎంపికైన ప్రతిభావంతులకు తదుపరి శిక్షణ, ఎంపిక ప్రక్రియలో అవకాశం కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, కోఆర్డినేటర్ ప్రవీణ్, సెలెక్టర్లు ప్రదీప్, విజయరాజు, యోగానంద కోచ్ లు ఎస్.ఎల్.ఎన్ ప్రసాద్, హరినాథ్ రెడ్డి, మోహన్, రాజశేఖర్,, విజయ్, సల్మాన్ పాల్గొన్నారు

గడపగడపలో చెప్పాం... చెప్పినవన్నీ చేస్తున్నామని..!!

పెనుకొండ అక్టోబర్ 23 సీమ వార్త.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత సూచించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు పెనుకొండ మున్సిపాలిటీ పరిధిలోని బూత్ ఇన్‌చార్జ్‌లతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి 'చెప్పాం.. చేస్తున్నాం' పోస్టర్‌ను ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నాం. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే మా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు..ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే చెప్పాం.. చేస్తున్నాం ఇచ్చిన హామీల అమలే మా లక్ష్యం అనే నినాదంతో పార్టీ నాయకులతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్నామని, గత రెండున్నరేళ్లలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలకు వాస్తవాల ఆధారంగా సమాధానం చెప్పాలని, ప్రభుత్వ అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి బూత్ పరిధిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేసి, ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో , కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో ఇక....రౌడీయిజం లేని రాజకీయం..!!

-మొదటిపేజీ తరువాయి

చేశారు. గత ప్రభుత్వ హయాంలో లాగా దౌర్జన్యాలు, బెదిరింపులు, దాడులు ఇప్పుడు లేవని స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎన్నికల ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా జరుగుతోందని, ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నామినేషన్లు వేసుకునే అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరితోనూ నామినేషన్లు వేయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన సూచనలు చేశారని శ్రీరామ్ గుర్తుచేశారు. సీఎం ఆదేశాల ప్రకారమే ఇవాళ తమతో పాటు ఇండిపెండెంట్లు, అన్ని రాజకీయ పార్టీల వారు ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా నామినేషన్లు వేశారని తెలిపారు. గత మూడు రోజులుగా ఈ నామినేషన్ల ప్రక్రియ అంతా ప్రశాంతంగా సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమం, ప్రగతిని చూసి ప్రజలు కచ్చితంగా తమ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిస్తారని పరిటాల శ్రీరామ్ అన్నారు. పరిటాల శ్రీరామ్ జడ్పీటీసీ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం కనిపించింది...

నార్పల జడ్పీటీసీ అభ్యర్థి గా ...అంకే ఈశ్వరయ్య



నార్పల అక్టోబర్ 23 సీమ వార్త. జనసేన పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ తో కలిసి నామినేషన్ వేసిన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య అనంతపురంలోని స్థానిక జడ్పీ కార్యాలయం నందు నార్పల జడ్పిటిసి అభ్యర్థిగా జనసేన పార్టీ నుండి అంకె ఈశ్వరయ్య నామినేషన్ వేశారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే మురళీకృష్ణ జనసేన నాయకులతో కలిసి నామినేషన్ కార్యక్రమం లో ఘనంగా పాల్గొన్నారు.

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL 2013/54348 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881